
చైతన్యరథం
ప్రజలందరికీ
విజయదశమి
శుభాకాంక్షలు



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## స్థానిక ఎన్నికల్లోనూ..

# కూటమికి జై కొట్టండి



- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మరింత వేగం
- ప్రజాస్వామ్య పునాదులు బలపడేలా స్థానిక ఎన్నికల ఫలితాలు
- మేం విద్యాధికులను నిలబెట్టాం... వాళ్లు విధ్వంసకారులను ఎంపిక చేశారు
- అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు
- బీసీలకు పెద్దపీట.. విద్యావంతులు, యువత, మహిళలకు అవకాశం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

2

*రాష్ట్రంలో అభివృద్ధి వేగం మరింత పెరగాలంటే స్థానిక సంస్థల్లోనూ ఎన్డీఏ కూటమికి ప్రజలు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాలు ఒకే తాటిపై ఉంటేనే ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. అన్ని సామాజిక వర్గాలకూ ప్రాధాన్యమిస్తూ, విద్యావంతులు, యువత, మహిళలకు అవకాశాలు కల్పించేలా అభ్యర్థుల ఎంపిక చేపట్టామని వెల్లడించారు. బీసీలకు అత్యధిక ప్రాధాన్యమిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని తెలిపారు. ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసేందుకు స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.*

- రౌడీలను చూసి భయపడేది లేదు..
- దాడులు, బెదిరింపులను గట్టిగా ఎదుర్కొంటాం
- నాడు పులివెందులలో నామినేషన్లు వేయనీయలేదు..
- నేడు కుప్పం, పిఠాపురంలో స్వేచ్ఛగా నామినేషన్లు
- గొడ్డలి పార్టీ అక్రమాలను జెన్ జీ భుజాన మోయాలా?
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నిలదీత
- వైసీపీ హయాంలో ఎన్నికల అక్రమాల వీడియోలు ప్రదర్శించిన సీఎం

3

## హింస.. నా డిక్షనరీలోనే లేదు

*తన జీవితంలో హింసకు తావు లేదని, రౌడీలను చూసి భయపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దాడులు, బెదిరింపులను ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అక్రమాలు, ప్రస్తుత ఎన్నికల్లో చోటుచేసుకుంటున్న ఘటనలను ప్రస్తావిస్తూ ఆ పార్టీ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. నాడు పులివెందులలో నామినేషన్లు వేయనీయని పరిస్థితులు ఉంటే, నేడు కుప్పం, పిఠాపురం సహా అన్ని ప్రాంతాల్లో స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలవుతున్నాయని పేర్కొన్నారు. యువతను రాజకీయ పావులుగా వాడుకోవద్దని, రాష్ట్ర భవిష్యత్తు కోసం హింసను అరికట్టి నేరప్రవృత్తికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.*

## మిజోరం సీఎంతో లోకేష్ మర్యాదపూర్వక భేటీ



అమరావతి (చైతన్య రథం): మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమాతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన లాల్దుహోమాకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అనంతరం లాల్దుహోమాను శాలువాతో సత్కరించి యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందజేశారు.

3



*సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా*

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

***659 జెడ్పీటీసీ, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా***

*ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా పరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల పరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల్లో 2.81 కోట్లమందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.*

4



## ముగింపు దశకు విజయవాడ ఉత్సవ్

- నేడు కళాకారులతో భారీగా దసరా కార్నివాల్
- గత ఏడాది కంటే గొప్ప హంగులతో నిర్వహణ
- ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరు

8



### రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి ఒక్కరికీ గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. రైతన్న శ్రమకు తగిన ఫలితం అందించడం, మహిళలకు సాధికారత కల్పించడం, యువతకు మంచి భవిష్యత్తును అందించడం కోసం ప్రభుత్వం చేస్తున్న సంకల్పానికి జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నట్టు చంద్రబాబు పేర్కొన్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు సీఎం చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.



### ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు

- మంత్రి లోకేష్

2

### అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో రూ.2,650 కోట్లతో

పెట్నికోట సిమెంట్ వర్క్స్ ప్రాజెక్ట్ - నంద్యాలలో 14 నెలల్లోనే భూమి పూజనుంచి ప్రారంభోత్సవం వరకు




3

### నేడు సెలవు

***ఆంధ్ర రాష్ట్రానికి దసరా శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా మంగళవారం పత్రికకు శెలవు. బుధవారం చైతన్య రథం పత్రిక వెలువడదు. గురువారం పునర్దర్శనం.***

# హింస.. నా డిక్షనరీలోనే లేదు

- రౌడీలను చూసి భయపడేది లేదు..
- దాడులు, బెదిరింపులను గట్టిగా ఎదుర్కొంటాం
- నాడు పులివెందులలో నామినేషన్లు వేయనీయలేదు..
- నేడు కుప్పం, పిఠాపురంలో స్వేచ్ఛగా నామినేషన్లు
- గొడ్డలి పార్టీ అక్రమాలను జెన్ జీ భుజాన మోయాలా?
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిలదీత
- వైసీపీ హయాంలో ఎన్నికల అక్రమాల వీడియోలు ప్రదర్శించిన సీఎం



అమరావతి (చైతన్య రథం): హింస అనేది తన జీవితంలోనే లేదని, తన డిక్షనరీలో ఆ పదానికే చోటు లేదని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రౌడీలను చూసి భయపడేది లేదని, దాడులు, బెదిరింపులను ప్రభుత్వపరంగా, పార్టీపరంగా గట్టిగా ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నేరప్రవృత్తిని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైసీపీ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన ఆయన, గతంలో ఆ పార్టీ హయాంలో జరిగిన అక్రమాలు, ప్రస్తుత ఎన్నికల్లో చోటుచేసుకుంటున్న ఘటనలకు సంబంధించిన వీడియోలను మీడియాకు ప్రదర్శించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.

### యువతను పావులుగా వాడుకోవద్దు

కార్లతో మనుషులను ఢీకొట్టించడం, తొక్కించడం వంటి ఘటనలతో నేరప్రవృత్తిని ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. రప్పా రప్పా రాజకీయాలు చేస్తూ, కరుడుగట్టిన నేరాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. మంచి వారిని సైతం నేరస్తులుగా మార్చే ధోరణి తగదన్నారు. జెన్-జీ యువతకు ఎలా మేలు చేయాలనే ఆలోచన చేయకుండా, వారిని రాజకీయ పావులుగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తాను చేసిన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే వైసీపీ అధినేత జెన్ జీ అంశాన్ని ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్ జీ కాపాడాలా? అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత బెంగళూరు నుంచి వచ్చి మూడు గంటలపాటు మీడియా సమావేశం నిర్వహించి, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్దకు వెళ్లి, తన సొంత ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయించుకుని తిరిగి బెంగళూరుకు వెళ్లిపోతున్నారని చంద్రబాబు ఎద్దేవా చేశారు. బెంగళూరులో ఉంటూనే ఇక్కడ అరాచకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తనపై నిందలు మోపినట్లే, ఇప్పుడు కూడా వైసీపీ చేసిన హింసకు తనను బాధ్యుడిగా చూపే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు.

### నాడు అధికార దుర్వినియోగం.. నేడు దాడులంటూ విమర్శలు

గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ ఏకగ్రీవాలతో పాటు ప్రస్తుత ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు సాగిస్తోన్న అరాచకాలకు సంబంధించిన వీడియోలను చంద్రబాబు మీడియాకు ప్రదర్శించారు. రాజకీయాలే ప్రజల తలరాతలను మారుస్తాయని, మంచి నాయకులను ఎన్నుకుని, మంచి ప్రభుత్వాలను కొనసాగించుకోవాలని ప్రజలకు సూచించారు. 2014లో ఎంపీటీసీ స్థానాల్లో ఏకగ్రీవాలు 2 శాతం మాత్రమే ఉండగా, జెడ్పీటీసీ స్థానాల్లో 0.09 శాతంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికార దుర్వినియోగంతో ఎంపీటీసీ స్థానాల్లో 24 శాతం, జెడ్పీటీసీ స్థానాల్లో 19 శాతం ఏకగ్రీవాలు జరిగాయని ఆరోపించారు.

ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించేందుకు అప్పట్లో చట్టం తీసుకొచ్చారని, ప్రతిపక్ష అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు వారి ఇళ్లలో అక్రమంగా మద్యం సీసాలు పెట్టిన సందర్భాలు ఉన్నాయని విమర్శించారు. పులివెందుల వంటి ప్రాంతాల్లో నామినేషన్లు వేయనీయలేదని గుర్తుచేశారు. అప్పటి రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ అక్రమాలను ప్రశ్నిస్తే, దాన్నే తప్పుబట్టారని అన్నారు. చివరకు అప్పటి ఎన్నికల కమిషనర్ తన ప్రాణాలకు రక్షణ కల్పించాలని కేంద్రానికి లేఖ రాయాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. అదే ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కుప్పం, పిఠాపురం, పులివెందుల సహా అన్ని ప్రాంతాల్లో వైసీపీతో పాటు వివిధ పార్టీల అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేశారని చంద్రబాబు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంత పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలైన సందర్భాలు లేవని వ్యాఖ్యానించారు.

### చెప్పాం.. చేస్తున్నాం

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు షేర్‌తో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తాను కలిసి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని చెప్పారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందని, ఇది అతిపెద్ద ప్రత్యక్ష నగదు బదిలీ కార్యక్రమాల్లో ఒకటని పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ', 'స్త్రీశక్తి', 'దీపం-2.0' పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. విశాఖపట్నం, విజయవాడల్లో సంపూర్ణ హక్కులు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు ఇచ్చామని, రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా ప్రజల భూములను దోచుకునే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. ప్రజల ఆస్తులపై అప్పటి ముఖ్యమంత్రి తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. గత పాలకుల హయాంలో దేవాలయాల పవిత్రతకు భంగం కలిగిందని, ప్రసాదాల తయారీలో కల్తీ పదార్థాలు ఉపయోగించారని ఆరోపించిన చంద్రబాబు, ప్రస్తుతం దేవాలయాల్లో పవిత్ర వాతావరణాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చంద్రబాబు వెల్లడించారు. డేటా సెంటర్ల నుంచి రక్షణ రంగ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని తెలిపారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల మధ్య నీటి వివాదాలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పట్టణాలు, గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు.












## ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎన్నికలు: మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్నాయనటానికి మున్సిపాలిటీల్లో 22,800కు పైగా నామినేషన్లు దాఖలవడమే నిదర్శనమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని వర్గాలు, పార్టీలు, ప్రతి ప్రాంతంనుంచి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచేందుకు ముందుకొచ్చారని తెలిపారు. ఒక్క ఓటు కూడా పడకముందే ఎన్నికలపై ఆరోపణలు చేసేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఎన్నికల్లో గెలుపోటములు నిర్ణయించేది మీడియా సమావేశాలు కాదని, ప్రజాక్షేత్రమేనని పరోక్షంగా వైకాపా అధ్యక్షుడు జగన్‌కు కౌంటర్ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళ్లాలని, అంతిమంగా ప్రజలే తీర్పు ఇస్తారని లోకేశ్ ఎక్స్ పోస్టులో వ్యాఖ్యానించారు.

## స్థానిక ఎన్నికల్లోనూ

# కూటమికి జై కొట్టండి

- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మరింత వేగం
- ప్రజాస్వామ్య పునాదులు బలపడేలా స్థానిక ఎన్నికల ఫలితాలు
- మేం విద్యాధికులను నిలబెట్టాం... వాళ్లు విధ్వంసకారులను ఎంపిక చేశారు
- అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు
- బీసీలకు పెద్దపీట.. విద్యావంతులు, యువత, మహిళలకు అవకాశం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు




అమరావతి (చైతన్య రథం): స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమిని గెలిపించాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాలు ఒకే తాటిపై ఉంటేనే అభివృద్ధి వేగంగా సాగుతుందని, ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందన్నారు. స్థానిక ఎన్నికలతో స్థానిక నాయకత్వం బలపడుతుందని, ప్రజాస్వామ్య పునాదులు పటిష్టమవుతాయని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించి, మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి సారించినట్టు వెల్లడించారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు ఎలాంటి కసరత్తు చేశామో, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదేస్థాయిలో కసరత్తు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ప్రజల అభీష్టానికి ప్రాధాన్యమిస్తూ, సమాజంలోని అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించేలా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్టు చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయారాం.. గయారాం సంస్కృతికి చరమగీతం పాడేలా, మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని గుర్తుచేశారు.

**అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలు**

అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యమిచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కలిపి 63.6 శాతం స్థానాలు కేటాయించగా, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికి టికెట్లు ఇచ్చామని చెప్పారు. ఒక్కో మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించినట్లు వివరించారు.

**విద్యావంతులు వర్సెస్ గంజాయి బ్యాచ్**

స్థానిక ఎన్నికల్లో విద్యావంతులు, సమర్థులైన అభ్యర్థులను ప్రజల ముందుకు తీసుకొస్తున్నామని, ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల ఎంపిక మాత్రం ఇందుకు భిన్నంగా ఉందని చంద్రబాబు విమర్శించారు. ఈ ఎన్నికల్లో పోటీ విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. కూటమి పార్టీలది ప్రజాస్వామ్య అజెండా అయితే, వైసీపీది హింసాత్మక రాజకీయమని దుయ్యబట్టారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుంటే, దాన్ని అడ్డుకునేలా వైసీపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైనా ఆ పార్టీ తీరు మారలేదని విమర్శించారు. రాబోయే 20 ఏళ్లు రాష్ట్రానికి అత్యంత కీలకమని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, అభివృద్ధి కొనసాగేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

### అల్ట్రాటెక్ ఆధ్వర్యంలో రూ.2,650 కోట్లతో

## పెట్నికోట సిమెంట్ వర్క్స్ ప్రాజెక్ట్

-నంద్యాలలో 14 నెలల్లోనే భూమి పూజనుంచి ప్రారంభోత్సవం వరకు

అమరావతి (చైతన్య రథం): భారత దేశంలోని అతిపెద్ద సిమెంట్ కంపెనీ అయిన అల్ట్రాటెక్ సిమెంట్.. ఏపిలో తన సామర్థ్యాన్ని పెట్నికోట సిమెంట్ వర్క్స్‌తో విస్తరించింది.ఇది సుమారు రూ.2,650 కోట్ల పెట్టుబడితో నిర్మించిన అత్యాధునిక సమీకృత సిమెంట్ ప్లాంట్. ఈ ప్లాంట్ రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామంలో ఉంది.ఈ ప్లాంట్ ప్రత్యక్షంగా 650మందికి, పరోక్షంగా 2,000మందికి ఉపాధి కల్పిస్తుంది. దీనికి 3.3మిలియన్ టన్నుల వార్షిక క్లింకరైజేషన్ సామర్థ్యం, 3.6ఎంటీపీఏ సిమెంట్ డిస్పాచ్ సామర్థ్యముంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం మే 2025లో ప్రారంభమై, రికార్డుస్థాయిలో పూర్తయింది.

ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి మంత్రి లోకేష్ మాట్లాడుతూ "భూమి పూజనుంచి ప్రారంభోత్సవం వరకు కేవలం 14 నెలల్లోనే పూర్తి చేయడం హర్షణీయం. భారతదేశంలోని అతిపెద్ద సిమెంట్ కంపెనీ అల్ట్రాటెక్ నంద్యాల జిల్లాలో రూ.2,650 కోట్ల పెట్నికోట సిమెంట్ వర్క్స్‌తో ఆంధ్రప్రదేశ్‌లో తన సామర్థ్యాన్ని విస్తరించింది. ఇది జీరో భూగర్భ జలాల వినియోగంతో 100శాతం గ్రీన్ ఎనర్జీతో నడిచేలా నిర్మించిన అత్యాధునిక ప్లాంట్. 2,650 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇదే ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు నిదర్శనం" అన్నారు.

**గ్రీన్ ఎనర్జీ**

- బ్యాటరీ నిల్వతో 35 మెగావాట్ల పవన, సౌర హైబ్రిడ్ విద్యుత్ వ్యవస్థ.
- 20 మెగావాట్ల వేస్ట్ హీట్ రికవరీ వ్యవస్థ
- క్యాప్టివ్ థర్మల్ పవర్ ప్లాంట్ లేకుండా 100శాతం గ్రీన్ ఎనర్జీతో నడిచేలా రూపకల్పన.

సుస్థిరత

- పరిరక్షణ, రీసైక్లింగ్ ద్వారా జీరో భూగర్భ జలాల వినియోగం
- ప్లాస్టిక్, మున్సిపల్ వ్యర్థాలను ఉపయోగించే ప్రత్యామ్నాయ ఇంధన వ్యవస్థ.




- మైనింగ్, క్లింకర్ రవాణా కోసం ఎలక్ట్రిక్ వాహనాలు.
- కవర్ చేయబడిన ముడి పదార్థాల షెడ్లు, కార్యాచరణ ప్రాంతాల అంతటా కాంక్రీట్ రోడ్లు, విస్తృతమైన గ్రీన్ బెల్ట్
- స్లాగ్, ఫ్లై యాష్ ఉపయోగించి తయారు చేసిన కాంపోజిట్ సిమెంట్.

సాంకేతికత–నాణ్యత

- ఆటో–శాంప్లింగ్, విశ్లేషణతో పూర్తిగా ఆటోమేటెడ్ రోబోటిక్ లాబొరేటరీ.
- రియల్–టైమ్ ప్రాసెస్ ఆప్టిమైజేషన్ కోసం క్రాస్–బెల్ట్ ఎనలైజర్, ఆటోమేటిక్ హాట్ మీల్ అనాలిసిస్.
- శక్తి, సమర్థవంతమైన తక్కువ పీడన సైక్లోన్లు, బర్నర్ వ్యవస్థ, కిల్న్, కూలర్, గ్రైండింగ్ మిల్లులు, ఆధునిక స్లాగ్ గ్రైండింగ్ మిల్లు.
- సజావుగా లాజిస్టిక్స్ కోసం ఆర్ఎఫ్ఐడీ ఆధారిత వాహన ట్రాకింగ్, మ్యాన్ లెస్ వేయింగ్ బ్రిడ్జిలు.
- డిజిటల్ ఆటోమేషన్, పునరుత్పాదక ఇంధనం, సుస్థిర తయారీని మిళితం చేస్తూ, పెట్నికోట సిమెంట్ వర్క్స్ భారత దేశంలోని అత్యంత ఆధునిక, పర్యావరణ బాధ్యత కలిగిన సిమెంట్ ప్లాంట్లలో ఒకటిగా నిలవనుంది.






మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా ఏపీలోని పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన లాల్దుహోమాను మంత్రి లోకేష్ సాదరంగా ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు నాయుడిని మర్యాద పూర్వకంగా కలిసిన మిజోరం సీఎం.. ఏపీ అభివృద్ధి కార్యక్రమాలను ఆసక్తిగా తెలుసుకున్నారు. ఈ భేటీకి మంత్రి లోకేష్ సైతం హాజరయ్యారు.



చైతన్యరథం

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్

# రేపటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

- **నవంబరు 3న పోలింగ్, 5న కౌంటింగ్**
- **రాష్ట్రవ్యాప్తంగా 35,333 పోలింగ్ కేంద్రాలు**
- **మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు**
- **659 మండల, 28 జిల్లా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్**
- **మైదుకూరు మున్సిపల్ ఎన్నికలు వాయిదా**
- **రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా**




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో భాగం గా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 14వ తేదీన ఎన్నికల షెడ్యూల్‌లో ప్రకటించిన విధంగా ఎంపీటీసీ, జెడ్పీ టీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.

సోమవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజాపరిషత్‌ల పరిధిలో 659 జెడ్పీటీసీ స్థానాలకు, 659 మండల ప్రజాపరిషత్‌ల పరిధిలో 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 663 జెడ్పీ టీసీ స్థానాల్లో నాలుగు, 9,858 ఎంపీటీసీ స్థానాల్లో 29 స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ, 24న పరిశీలన, 27న ఉపసంహరణ , నవంబరు 3న పోలింగ్, 5న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వివరించారు.

### 2.81 కోట్ల మంది ఓటర్లు

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సుమారు 2.81 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నా రు. వీరిలో సుమారు 1.38 కోట్ల మంది పురుషులు, 1.42 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ప్రజా పరిషత్‌లకు 28 మంది రిటర్నింగ్ అధికారులు, 659 మండల ప్రజా పరిషత్‌లకు 687 మంది రిటర్నింగ్ అధికారులు, అదనంగా 1,374 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించనున్నారు. పోలింగ్ నిర్వహణ కోసం మొత్తం 35,333 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,41,332 మంది ఇతర పోలింగ్ అధికారుల సేవలను వినియోగించుకోనున్నారు.

### పోలింగ్ కేంద్రాలు, భద్రతా ఏర్పాట్లు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 35,333 పోలిం గ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో 9,966 సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 9,186 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలు, 16,181 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు.

### అభ్యర్థుల డిపాజిట్, ఎన్నికల వ్యయ పరిమితి

ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ మొత్తం రూ.1,500 కాగా, ఇతర అభ్యర్థులకు రూ. 3,000గా నిర్ణయించారు. జెడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు డిపాజిట్ రూ.3,000 కాగా, ఇతర అభ్యర్థు లకు రూ.6,000గా నిర్ణయించారు. అలాగే ఎంపీటీసీ అభ్యర్థులకు రూ.4 లక్షలు, జెడ్పీటీసీ అభ్యర్థులకు రూ.8 లక్షలుగా ఎన్నికల వ్యయ పరిమితిని నిర్ణయించినట్లు తెలిపారు.

### నామినేషన్ కేంద్రాల వద్ద ఘటనలపై నివేదిక కోరాం

నామినేషన్ కేంద్రాల వద్ద చోటుచేసుకున్న ఘటనలపై సంబం ధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని నామినేషన్ కేంద్రాల వద్ద చిన్న పాటి ఘర్షణలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడంతో మైదుకూరు మునిసిపాలిటీలోని కొన్ని వార్డులలో నామినేషన్ పత్రాలు చినిగిపోయినట్లు కడప జిల్లా కలెక్టర్ నివేదిక సమర్పించి నట్లు చెప్పారు. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణించి మైదుకూరు మునిసిపాలిటీ ఎన్నికను నిలిపివేసినట్లు తెలిపారు. అలాగే కడపతో పాటు ఇతర జిల్లాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై కూడా సంబంధిత జిల్లా కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించుకుని వాటి ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా ప్రశాంత వాతావరణం లో జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు జిల్లా కలెక్ట ర్లు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవస రమైన జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వివరించారు.

### 28 జిల్లా పరిషత్‌ల పరిధిలో ఎన్నికలు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు వెంకట రామకృష్ణ తేజ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి వివరాల ప్రచురణ, రిజర్వేషన్ల ఖరారు, గెజిట్ ప్రచురణ వంటి కీలక ప్రక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఈసారి మొత్తం 28 జిల్లా పరిషత్‌ల పరిధిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలి పారు. గతంలో జిల్లాల విభజనకు ముందు 13 జిల్లా పరిషత్‌ల పరిధిలో మాత్రమే ఎన్నికలు జరిగాయని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 663 రెవెన్యూ మండలాలు ఉన్నాయని, ప్రతి రెవెన్యూ మండలాన్ని ఒక జెడ్పీటీసీ నియోజకవర్గంగా పరిగణిస్తారని తెలి పారు. మచిలీపట్నం, ఆదోని మండలాల విభజనతో పాటు న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కావడంతో ఈసారి ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. అమ రావతి ప్రాంతంలోని నాలుగు మండలాలను మినహాయించి మిగిలిన 659 మండలాల్లో ఎన్నికల ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. అమరావతి ప్రాంతంలోని మండలాల విషయంలో భవిష్యత్తులో ప్రభుత్వ నిర్ణయం మేరకు స్థానిక సంస్థల ఏర్పాటు చేపట్టనున్నట్లు వివరించారు.

### 659 మండలాల్లో 9,829 ఎంపీటీసీ స్థానాలు

659 మండలాల్లో మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల (ఎంపీటీసీ) స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు కమిషనర్ వెల్లడిం చారు. ఈ ఎన్నికల్లో మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో మొత్తం 2,81,34,518 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. వీరిలో 1,38,53,807 మంది పురుష ఓటర్లు, 1,42,79,285 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు వివరించారు. ఎన్నికల నిర్వహ ణ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,333 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించే దుకు 659 మండల కేంద్రాలతో పాటు 28 జిల్లా కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియలను పూర్తిచేసి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టిన ట్లు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ఏ.మల్లిఖార్జున, ఐజీ బి.రాజకుమారి పాల్గొన్నారు.

---

## చిత్తూరు కార్పొరేషన్‌లో

# భారీ మెజార్టీతో గెలవాలి

- **ప్రశాంత వాతావరణంలో ఎన్నికలే తమ లక్ష్యం**
- **స్థానిక ఎన్నికలలో ఎక్కడా హింసకు తావులేదు**
- **జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి**

చిత్తూరు(చైతన్యరథం): పట్టణంలో సోమవారం మధ్యా హ్నం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, కార్పొరేషన్ చైర్మన్ అభ్యర్థి కటారి హేమలతతో కలిసి పలువురు టీడీపీ సీనియర్ నాయకులను జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కలిశారు. కార్పొరేషన్ ఎన్నిక లలో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్య మంత్రి చంద్రబాబుకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడా హింసను ప్రోత్సహించకూ డదని సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రత్యర్థి పార్టీలకు కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలల్లో పోటీ చేసే హక్కు ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగినట్లు తాము వ్యవహరించబో మని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు ఉండాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే రాజకీయాలకు ప్రాధాన్యాంశాలు కావా లని తెలిపారు. రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి నాయకులు, కార్యకర్త లు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పుంగనూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ చల్లా బాబు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



---

## రూ.5 కోట్ల రోడ్డు తవ్వేసి...

# తిరుపతిలో వైసీపీ నాయకుడి అరాచకం

**పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన గ్రామస్తులు - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



అమరావతి(చైతన్యరథం): ప్రజాస్వామ్యం, విలువలు అంటూ గొడ్డలిపార్టీ అధినేత ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ఉంటారు. నీతులు చెప్పడానికే కానీ పాటించడానికి కాదు అన్నట్లు..ఆ పార్టీ నాయకులు తోటలను తగలబెట్టడం, రోడ్డు తవ్వేయడం వంటి అరాచకాలకు తెగబడతారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలోకి వెళ్లినా గొడ్డలి పార్టీ అడ్డగోలు వ్యవహారాలకు అడ్డుకట్ట పడటం లేదు. తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో అనంతసముద్రం గ్రామం నుంచి పాపక్కగారిపల్లె వరకు వేసిన తారు రోడ్డుని వైసీపీ నాయకులు ట్రాక్టర్‌తో దున్నేశారు. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు.. పల్లెపండుగ కార్యక్ర మంలో భాగంగా కూటమి ప్రభుత్వం రూ.4.75 కోట్ల వ్యయం తో వారంరోజుల క్రితమే 4 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణం చేపట్టింది. ఈ రోడ్డు వెళ్లే దారిలో తన పొలం ఉందని.. రోడ్డు వేయొద్దని వైసీపీ నాయకుడు సుబ్బారెడ్డి కొంతకాలం క్రితం పనులను అడ్డుకున్నారు. స్థానిక నేతలు ఆయనకు సర్దిచెప్పి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించారు. రోడ్డు వేసిన నాలుగు రోజులకే తన పొలంలో రోడ్డు వేశారంటూ ఆయనతో పాటు వైసీపీకి చెందిన మరో నాయకుడు వెంకట సుబ్బారెడ్డితో కలిసి 100 మీటర్ల దూరం రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. కొత్త రహదారిని అన్యాయంగా నాశనం చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు పార్టీ అధినేత దగ్గర నుంచి ముఖ్యనాయకుల వరకు తీరు మారదు కదా! వేల కోట్ల అక్రమాస్తుల కేసులు, హత్య కేసుల్లోనే చట్టం ఎవరినీ ఏమీ చేయలేకపోయింది.. రోడ్డు తవ్వేస్తే ఏం పీకుతారు అనే ధీమా తోనో వైసీపీ గ్రామస్థాయి నాయకుడు ప్రజాధనంతో వేసిన రోడ్డుని దున్నేశాడు. ప్రతిపక్షంలో ఉంటేనే ఇంతగా రెచ్చిపోతు న్నారు. ఇక అధికారంలో ఉండి ఉంటే ఇలాంటి వాళ్లకు పట్ట పగ్గాలుంటాయా అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి చెప్పిందంటే చేస్తుంది

- 'చెప్పాం - చేస్తున్నాం' నినాదంతో ప్రజలముందుకు వెళుతున్నాం
- సుపరిపాలనకి చిరునామా చంద్రన్న పాలన
- సూపర్‌సిక్స్‌ను అమలు చేసి సూపర్‌హిట్ చేశాం
- లక్షా 50 వేల కోట్లు ప్రజలకు పంపిణీ చేశాం
- 34 శాతం బీసీలకు రిజర్వేషన్లతో గౌరవిస్తున్నాం
- కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్సీ వర్ల రామయ్య

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిన వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా కూటమి ప్రభుత్వం ఆత్మవిశ్వాసంతో ప్రజల ముందుకు వెళుతోందని ఎమ్మెల్సీ వర్ల రామయ్య పేర్కొన్నారు. నగరపాలక, పురపాలక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తయి నామి నేషన్ల పరిశీలన జరుగుతుంది..ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందన్న నమ్మకంతోనే ఈ ఎన్నికలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొంటున్నామ ని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో "చెప్పాం..చేస్తు న్నాం" పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు.

**గత 26 నెలల్లో ఏం చేశామో ప్రజలకు చెబుతాం**

గత 26 నెలలుగా రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో సాగిన పాలన అత్యంత పారదర్శకమైనది, ప్రజాస్వామ్యబద్ధమైనది, రాజ్యాంగ విలువలను గౌరవించే సుపరిపాలన. మేం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి ఈ 26 నెలల కాలంలో రాష్ట్ర ప్రజల కోసం ఏం చేశాం, రేపు భవిష్యత్తులో ఏం చేయబోతున్నాం అన్న లెక్కలను ప్రజల ముందు ఉంచి వారి ఆశీర్వాదం కోరేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నిలబెట్టు కుంటూ ప్రభుత్వం అమలు చేసిన 'సూపర్ సిక్స్' పథకాలు ఈ రోజు రాష్ట్రంలో సూపర్‌హిట్ అయ్యాయి. ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయి. మరోవైపు రాష్ట్ర ఆర్థిక రంగాన్ని పరుగులు పెట్టిస్తూ, భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 26 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడు లను రాష్ట్రానికి ఆకర్షించేలా పారిశ్రామిక వాతావరణాన్ని సిద్ధం చేశాం. మన యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని వివరించారు.

**సుపరిపాలనకు స్థానిక ఎన్నికలే నిదర్శనం**

గత పాలనలోని చీకటి రోజులను తరిమికొట్టి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు సుపరిపాలనకు ఈ స్థానిక సంస్థల ఎన్నికలే నిదర్శనం కాబోతున్నాయి. ఏ రోజూ తలదిం చుకునే పని చేయలేదు కాబట్టే నేడు గుండెలమీద చెయ్యి వేసుకుని తలెత్తుకుని ఓట్లడుగుతున్నాం. పట్టణ, నగర ప్రాంత ప్రజలంతా ఈ 26 నెలల ప్రగతిని గుర్తించి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్య ర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.




**సామాజిక న్యాయం, సర్వతోముఖాభివృద్ధే మా ఎజెండా**

స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సామాజిక న్యాయాన్ని ప్రజల ముందు ఉంచి పూర్తి ఆత్మవిశ్వాసం తో, ధైర్యంగా ఓటర్ల ఆశీస్సులు కోరుతోందని పేర్కొన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న బలమైన సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఎస్సీ కులాల మధ్య సమాన న్యాయం, సామరస్యత సాధించేందుకు ఎస్సీ వర్గీకరణను విజయవంతంగా అమలు చేశాం. గతంలో ఉన్న జీవో నెంబర్ 3 కంటే మిన్నగా ఆదివాసీ, గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్లు కల్పించాం. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధం గా ఈ ఎన్నికల్లో ఏకంగా 10 మున్సిపల్ చైర్మన్ పదవులను మైనా రిటీలకే కేటాయించి సరికొత్త చరిత్ర సృష్టించాం. ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ చరిత్రలో కూడా ఎన్నడూ లేని విధంగా నగరపాలక, పురపా లక సంస్థల్లో 60 శాతానికి పైగా మేయర్లు, మున్సిపల్ చైర్మన్ పదవులను మహిళలకే కేటాయించి మహిళా పక్షపాత ప్రభుత్వ మని నిరూపించుకున్నామని వివరించారు.

**అద్భుత విజన్‌తోనే రాష్ట్రం కరవు కోరల్లో చిక్కుకోలేదు**

పోలవరం ప్రాజెక్ట్, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానంపై చంద్రబాబు ప్రదర్శించిన అద్భుతమైన విజన్ కారణంగానే రాష్ట్రం కరవు కోరల్లో చిక్కుకోకుండా నిలబడింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఎల్‌నినో తీవ్రతతో నీటి ఎద్దడి, కరవు బారినపడి అల్లాడినా మన ఆంధ్రప్రదేశ్ వైపు ఎల్ నినో కన్నెత్తి కూడా చూడకుండా చేయగలిగామంటే అది ముమ్మాటికీ చంద్రబాబు ముందుచూపే కారణం. సంపద సృష్టి, యువతకు ఉపాధి, లక్ష లాది ఉద్యోగాల కల్పనే ప్రధాన ధ్యేయంగా రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యా, వైద్యరంగాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పరుగులు పెడుతోంది. ప్రజల మాన, ప్రాణ, ఆస్తుల రక్షణే పర మావధిగా శాంతిభద్రతలను పటిష్టం చేశాం. సమాజాన్ని పట్టిపీడి స్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మహమ్మారులపై చంద్రబాబు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని తెలిపారు.

**రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది**

రోడ్లు, పోర్టులు, రైల్వే లైన్లు, గృహ నిర్మాణాలతో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన జోరందుకుంది. భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కలలకు రెక్కలు తొడిగింది. తీరప్రాంతం కొత్త పుంతలు తొక్కేలా పోర్టులు, పరిశ్రమలతో అభివృద్ధి పథంలో సాగుతోంది. 'రాయలసీమ రైజింగ్' నినాదంతో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో హార్టికల్చర్ హబ్‌గా రూపుదిద్దుకుంటోంది. కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. పేద, మధ్యతరగతి వర్గాల భవిష్యత్తు ఈ రెండు రంగాలపైనే ఆధారపడి ఉందన్న స్పృహతో, మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విశిష్టమైన మార్పులు తీసు కొచ్చామని వివరించారు.

**జాబ్ క్యాలెండర్..విద్యావ్యవస్థలో మార్పులు**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించాం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చి ప్రభుత్వ బడులను బలోపేతం చేయడమే లక్ష్యంగా వేలాది పోస్టుల భర్తీ ప్రక్రియను యుద్ధప్రా తిపదికన చేపట్టాం. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధం గా ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మకంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించాం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని పెంచి విద్యార్థుల విద్యా ప్రమా ణాలు, వారి ప్రవర్తన, శారీరక-మానసిక వికాసంపై సమగ్ర సమీక్షలు జరిపాం. ఈ సామూహిక ప్రయత్నంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అనూహ్య మార్పులు రావడంతో పాటు అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో వైద్య సేవలను ఆధునీకరించాం. నిరంతరం నిపుణులైన వైద్యులు, నాణ్యమైన మందులు, ఆధునిక వైద్య పరికరాలు పేద ప్రజలకు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకున్నాం. ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న చంద్రబాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వాన్ని, కూటమి అభ్యర్థులను రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నిక ల్లో భారీ మెజారిటీతో గెలిపించి నిండు మనసుతో ఆశీర్వదిం చాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**'చెప్పాం - చేస్తున్నాం' నినాదం ప్రజల్లోకి...**

తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో గడిచిన 26 నెలల పాలన అత్యంత పారదర్శ కంగా, ప్రజామోదయోగ్యంగా సాగింది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నాం కాబట్టే, 'చెప్పాం - చేస్తున్నాం' అనే నినాదంతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన 'చెప్పాం - చేస్తున్నాం' ప్రత్యేక పోస్టర్‌ను సీనియర్ నాయకులు అశోక్ బాబు, వర్మ తదితరులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ప్రజలను ఒప్పించాం, మెప్పించాం, పారదర్శక పాలన అందిం చామన్న బలమైన నమ్మకంతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు కోరుతున్నామని తెలిపారు.

**పేదల కడుపు కొట్టిన జగన్**

2014-19 మధ్య చంద్రబాబు పేదవాడు ఆకలితో అలమ టించకూడదన్న సదుద్దేశంతో 'అన్నా క్యాంటీన్లు' ఏర్పాటు చేశారు. కానీ, గత ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి కక్షపూరితంగా ఆ క్యాంటీన్లను రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. నిన్న ఎలక్షన్ కమిషనర్ దగ్గరకు వెళ్లి తాను ఎంతో పారదర్శకంగా పాలిం చానని, ఎన్నికలు సజావుగా నిర్వహించాలని జగన్ బడాయి కబుర్లు, సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను ఎందుకు ఎత్తేశారో జగన్ సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే, జూన్ నెలలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించాం. ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదలను ఆదుకుంటే.. నేడు చంద్రబాబు అదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమ పాలనను కొనసాగి స్తున్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అరాచకానికి, ఫ్యాక్షన్ సంస్కృతికి చిరునామాగా మారింది. పాఠశాలలు, కాలేజీల వద్ద ఐస్‌క్రీమ్ బండ్ల మాదిరిగా గంజాయి విచ్చలవిడి గా అమ్ముతుంటే గత పాలకులు చోద్యం చూశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, 'ఈగిల్ టీమ్స్' ద్వారా గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపుతోంది. నేరస్తుల తోలు తీస్తూ ప్రజలు గుండెమీద చేయి వేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే వాతావరణాన్ని కల్పించాం. గతంలో స్థానిక ఎన్నికల్లో కనీసం నామినేషన్లు కూడా వేయ నీయకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర జగన్‌ది. మేము పారదర్శకంగా పాలన అందిస్తూ చేసిన పనులను సగర్వంగా చెప్పుకుంటూ ఓట్లు అడుగుతున్నాం. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించి బలపరచాలని కోరారు.

## ఏపీ హైకోర్టులో వైసీపీకి ఎదురుదెబ్బ

***పారామిలిటరీ బలగాల పిటిషన్ కొట్టివేత***




అమరావతి(చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో శాంతి భద్రతల కోసం పారామిలిటరీ బలగాలను కేటాయించాలని వైసీపీ వేసిన పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. అంతకుముందు, స్థానిక ఎన్నికలకు పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించా లంటూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సింగిల్ జడ్జి ఆ పిటిషన్‌ను కొట్టివేశారు. పశ్చిమబెంగాల్‌లో పరిస్థితులు, ఏపీ పరిస్థితులను పోల్చిచూడలేమని.. పారామిలిటరీ బలగాల అవస రం లేదని ఏపీ ప్రభుత్వం వాదించింది. ఇదే విషయాన్ని హైకోర్టు కూడా వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ డివిజనల్ బెంచ్‌లో వైసీపీ అప్పీల్ చేసింది. ఈ పిటిషన్‌పై వెకేషన్ బెంచ్ ఎదుట విచారణ జరిగింది. పారా మిలిటరీ బలగాలు కావాలని కోరడంపై హైకోర్టులో వాదనలు జరిగాయి. వాదనల అనంతరం వైసీపీ వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది.

# చెప్పాం..చేస్తున్నాం

- నిజాయితీ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం కూటమి ప్రభుత్వం
- మంచి పాలనకు ప్రజల ఆశీర్వాదం ఉంటుంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం ఖాయం
- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): రాజకీయాల్లో అతి ముఖ్యమైనది నిజాయితీ.. నిజాయితీ రాజకీయాలు-నిజాయితీ పరిపాలనకి చాలా తేడా ఉంది..నిజాయితీ రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం కూటమి ప్రభుత్వమని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఏ హామీలైతే ఇచ్చా మో ఆ మాటను నమ్మి ప్రజలు అధికారం అప్పగిస్తే.. ఇచ్చిన ప్రతి మాటనూ నిలబెట్టుకోవడమే నిజాయితీ రాజకీయం. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే నేటి మన ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన అంశాల్లో దాదాపు 90 శాతం హామీలను కేవలం ఈ 27 నెలల పరిపాలనా కాలంలోనే విజయ వంతంగా అమలు చేశామని స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో "చెప్పాం.. చేస్తున్నాం" పోస్టర్ విడుదల కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్ ద్వారా వివిధ సంక్షేమ పథకాల కింద దాదాపు లక్షా యాభై వేల కోట్ల రూపా యలను నేరుగా పేదల ఖాతాల్లో జమ చేశాం. మేం ఏదైతే చెప్పా మో అదే చేసి చూపిస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి 'సూపర్ సిక్స్' అనేది ఒక ఫ్లాగ్‌షిప్ కార్యక్రమం. దీనిని ఒక భగవద్గీతలా భావిం చి అర్హులైన లబ్ధిదారులందరికీ 100 శాతం ప్రయోజనం చేకూరే లా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంది. ఈ 27 నెలల పరిపాలనలోనే వీటిని అత్యంత పారదర్శకంగా అమలు చేశాం. ఇంకా మిగిలి ఉన్న ఒకటి రెండు అంశాలు, డిమాండ్లను కూడా రాబోయే రోజుల్లో 100 శాతం పూర్తి చేసి సంతృప్తికరంగా ప్రజల ముందుకువెళుతున్నామని తెలిపారు.

**పెన్షన్ల పెంపుతో పేదలకు కొండంత అండ.. ఎంతమంది పిల్లలున్నా 'తల్లికి వందనం'తో న్యాయం**

గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో విడతలవారీగా పెంచుకుంటూ పోయి కేవలం రూ.3,000 ఇస్తే, మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకేసారి రూ.1,000 పెంచి రూ. 4,000 చేసింది. అంతటితో ఆగకుండా ఏప్రిల్ నుంచి జూన్ వరకు రావాల్సిన బకాయిలు (ఏరియర్స్) నెలకు రూ.1,000 చొప్పున కలిపి మొదటి నెలే ఏకంగా రూ.7,000 పెన్షన్ అందించిన ఘనత మన ప్రభుత్వానిది. వికలాంగులకు రూ.6,000 పెన్షన్, కిడ్నీ వ్యాధిగ్ర స్తులకు రూ. 10,000 పెన్షన్, పూర్తిగా మంచానికే పరిమితమైన (100% వైకల్యం) బాధితులకు రూ.15,000 పెన్షన్ ఇలా దాదాపు 63 లక్షల మంది లబ్ధిదారులకు గౌరవప్రదమైన పింఛన్లు అందిస్తోంది. ఇప్పటివరకు పెన్షన్ల కోసమే ప్రభుత్వం రూ. 79,000 కోట్లు ఖర్చు చేసింది. గత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చి తల్లులను మోసం చేసింది. ఆ రూ.15 వేలలో కూడా రకరకాల కోతలు పెట్టి వేధించింది. కానీ కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకెళ్లింది. పిల్లలు ప్రభుత్వ బడిలో చదివినా, ప్రైవేటులో చదివినా సంబంధం లేకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికీ రూ.15 వేల చొప్పున అందిస్తున్నాం. ఇటీవల ఒక తల్లి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి "అయ్యా, మాకు ఐదుగురు పిల్లలు ఉన్నారు.. ఐదుగురికి రూ.15 వేల చొప్పున ఏకంగా రూ.75 వేలు ఒకేసారి వచ్చాయి.. మా కుటుంబానికి ఏడాది రాబడి సమకూరింది అని ఆనంద భాష్పాలతో చెప్పడమే ఈ పథక విజయానికి నిదర్శనం. ఇచ్చిన మాట విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు. గత పాలకులు రాష్ట్రాన్ని ఏ స్థాయిలో ఆర్థిక విధ్వంసానికి గురిచేశారో సామాన్య ప్రజల కంటే మేధావులు, విద్యావంతులకు బాగా తెలుసు. అంతటి తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అపారమైన అనుభవం, పరిపాలనా దక్షత, కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా విజయవంతంగా ముందుకు తీసుకెళు తున్నాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని నిజాయితీ పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**పేదలు, రైతులు, మహిళల పక్షాన కూటమి ప్రభుత్వం**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తున్న ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. పెన్షన్లు, తల్లికి వందనం పథకాలతో పాటు రైతులు, మహిళల కోసం అమలు చేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత ప్రభు త్వం కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి కేవలం రూ.13,000 మాత్రమే రైతులకు ఇచ్చి చేతులు దులుపుకుంది. కానీ మన కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వ వాటానే రూ.13,000 అందిస్తూ.. కేంద్ర సాయంతో కలిపి ఒక్కో రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఏకంగా రూ.20,000 అందిస్తోంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 46.85 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. ఇప్పటివరకు దాదాపు రూ.12,500 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశాం. అంతేకాకుండా, నిజమైన సాగుదారులైన కౌలు రైతులకు కూడా ఈ మేలు దక్కాలనే సంకల్పంతో ఉన్నాం. దీనికి సంబం ధించిన చట్టపరమైన అంశాలను పరిశీలించి భూమిపై కష్టపడి సేద్యం చేస్తున్న అర్హులైన ప్రతి కౌలు రైతుకూ ఈ రూ.20,000 అందేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. నాడు 'దీపం' పథకం ద్వారా దేశంలోనే తొలిసారిగా 2 కోట్లకు పైగా ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి చంద్రబాబు దేశానికే మార్గదర్శకంగా నిలిచారు. నేడు ఆ మహిళల కష్టాలను గుర్తించి కూటమి ప్రభుత్వం ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తోంది. పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం ఏకంగా రూ.4,000 కోట్లు ఆయిల్ కంపెనీలకు చెల్లించింది. ప్రజలపై నయాపైసా భారం పడకుండా ప్రభుత్వమే నేరుగా కంపెనీలకు డబ్బులు చెల్లిస్తుండటంతో ఆడబిడ్డలు పైసా ఖర్చు లేకుండా ఉచితంగా సిలిండర్లు పొందుతున్నారు.

**స్త్రీశక్తితో ఉచిత ప్రయాణం**

మహిళా సాధికారతకు నిదర్శనంగా నాలుగు రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. ఇప్పటివరకు మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఏకంగా 101.68 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. ఈ లెక్కలన్నీ ఆర్టీసీ కండక్టర్లు జారీ చేసే 'జీరో టికెట్ల' ద్వారా పక్కాగా నమోదవుతున్నాయి. ఆ జీరో టికెట్ల ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోంది. దీని కోసం ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు రూ.3,900 కోట్లు ఖర్చు చేసింది. గతంలో డీజిల్ ధరలు పెరిగి పక్క ఊరికి వెళ్లి కూలి పనులకు వెళ్లాలన్నా రానుపోను రూ.100 ఖర్చయ్యేది. పుట్టింటికి వెళ్లాలన్నా, తీర్థయాత్రలకు వెళ్లాలన్నా బస్సు చార్జీలు చూసుకుని ప్రయాణాలు వాయిదా వేసుకునే నిస్సహాయ స్థితి పేద మహిళలది. ముఖ్యమంత్రి ఒక్క నిర్ణయంతో ఆ కష్టాలన్నీ దూరమై, గ్రామీణ మహిళలు పూర్తి ఆర్థిక భరోసాతో, ఆత్మ గౌరవంతో ప్రయాణిస్తున్నారు. సూపర్‌సిక్స్ పథకాలైన సామాజి క పెన్షన్ల పెంపు, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందించే 'తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ రూ.20,000 పెట్టుబడి సాయం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్ర మాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. పిల్లలు ఎక్కువ ఉన్న పేద కుటుంబాలకు ఒకే ఏడాదిలో ఏకంగా సంవత్సర రాబడికి సరిపడా లబ్ధి చేకూరింది. ఈ సంక్షేమ పథకాల ద్వారా "ఈ ప్రభుత్వం మనది.. మన కోసం పనిచేసే ప్రభుత్వం" అనే బలమైన నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

**దేశానికే ఆదర్శంగా ఏపీకి పెట్టుబడుల వరద**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం పనిచేస్తోంది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల కంటే ఎక్కువే కల్పించే దిశగా అడుగులు పడుతు న్నాయి. గత రెండు సంవత్సరాల్లో దేశంలోనే అత్యధికంగా పెట్టుబడులను ఆకర్షించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కింది. దేశంలోకి వచ్చే ప్రతి లక్ష కోట్ల రూపాయల పెట్టుబడిలో ఏకంగా రూ.25,000 కోట్లు (25 శాతం) ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే దక్కడం సరికొత్త రికార్డు. గతంలో మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాలకు అధిక వాటా వెళ్లేది. కానీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రాష్ట్రానికి 25 శాతం పెట్టుబడులు రావడం ఇదే ప్రథమం. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు ?15 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ఖరారవ్వగా, మరికొన్ని గ్రౌండ్ అయ్యి పనులు కూడా మొదలయ్యాయి. ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, లభించే ఖనిజ వనరుల ఆధారంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తు న్నాం. విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్లు, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్, కడప స్టీల్ ప్లాంట్, శ్రీసిటీలో పారిశ్రామిక హబ్‌ల విస్తరణ, రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో భారీ 'హార్టి కల్చర్ హబ్' వీటన్నింటి ఫలితంగా ఇప్పటికే దాదాపు 9 నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఎంతోమంది యువత విధుల్లో చేరడం కూడా జరిగిందని వివరించారు.

**జాబ్ క్యాలెండర్‌ను అమలు చేస్తున్నాం**

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడే విద్యారంగానికి పెద్దపీట వేస్తూ దాదాపు 2 లక్షల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చింది. తాజాగా ఎన్నికల హామీ మేరకు 16,000 పోస్టులతో మెగా డీఎస్సీని అమలు చేశాం. గత ప్రభుత్వం నియామకాలు చేపట్టకుండా వదిలేసిన 6,000 కానిస్టేబుల్ ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం భర్తీ చేయడమే కాకుండా, వారికి ఇచ్చే స్టైఫండ్‌ను కూడా పెంచింది. గ్రూప్-1 నియామకాలతో పాటు స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్లను విడుదల చేసి వేగంగా భర్తీ ప్రక్రియ చేపడుతున్నాం. నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్), పారిశ్రామిక రంగం (ఇండస్ట్రీస్), ప్రభుత్వ ఉద్యోగాలు.. ఈ మూడు మార్గాల ద్వారా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం ఈ ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకోవడమే కాదు, అంతకంటే ఎక్కువ గానే ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. అభివృద్ధి, సంక్షేమాలను సమాంతరంగా రెండు పట్టాల్లా ముందుకు తీసుకెళ్తున్నాం. ఇప్పటికే మేనిఫెస్టోలోని దాదాపు 90 శాతం హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చాం. మిగిలిన ఒకటి రెండు అంశాలను కూడా రాబోయే రోజుల్లో 100 శాతం పూర్తి చేసి, ప్రజల మెప్పు పొందుతాం. చంద్రబాబు మాట ఇస్తే చేసి తీరుతారు అనే అపారమైన ప్రజా నమ్మకమే మా బలం. సంక్షేమం, అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కూటమికి క్లీన్ స్వీప్ విజ యాన్ని అందించాలని, తమను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.

# నిష్పక్షపాతంగా స్థానిక ఎన్నికలు

- శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు
- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, శాంతి భద్రతల ఏడీజీ ఎన్.మధుసూదనరెడ్డి, ఐజీ బి.రాజకుమారి, ఏ.మల్లిఖార్జునతో కలిసితో ఆయన స్థానిక ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎన్నికలకు చేపడుతున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో తలెత్తిన సమస్యల నేపథ్యంలో రాబోయే ఎన్నికల దశల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. సున్నిత, అత్యంత సమస్యాత్మక ప్రాంతా ల్లో పోలీస్ బందోబస్తును పునఃసమీక్షించి అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో అలసత్వం వహించకుండా పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొ నేలా జిల్లా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా ఓటర్లు భయం లేకుండా ఓటుహక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధన లను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# 11 చోట్ల ఏకగ్రీవం దిశగా కూటమి అభ్యర్థులు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయని దర్శి, పిడుగురాళ్ల, ఎర్రగుంట్ల, రాయచోటి, పుంగనూరు పురపాలక సంఘాలు, గురజాల, కమలా పురం నగర పంచాయతీల్లో చైర్మన్ ఎన్నికలు కూటమి పార్టీలకు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయి. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు, అనంతపురం జిల్లా గుత్తిలో వైసీపీ ప్రకటించిన అధికారిక అభ్యర్థులు కాకుండా డమ్మీ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వారు ఉపసంహరించుకుంటే అక్కడ కూడా ఏకగ్రీవం అవుతుంది. ఒకవేళ వారు పోటీలో కొనసాగినా ఎన్నికలు ఏకపక్షంగా జరిగే అవకాశం ఉంది. ప్రకాశం జిల్లా దర్శి, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాలిటీలు, గురజాల నగర పంచాయతీలో వైసీపీ అభ్యర్థులెవరూ నామినేషన్లు వేయలేదు. కూటమి పార్టీల అభ్యర్థులే చైర్మన్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో డమ్మీ అభ్యర్థులు ఉపసంహరించుకుంటే అక్కడ కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. వైఎస్సార్ కడప జిల్లాలోని ఎర్రగుంట్ల, కమలాపురం నగర పంచాయతీతో పాటు అన్నమయ్య జిల్లా రాయ చోటిలోనూ వైసీపీ నుంచి నామినేషన్లు దాఖలు కాలేదు. కూటమి పార్టీల అభ్యర్థుల తరపునే నామినేషన్లు దాఖలయ్యాయి. అక్కడా డమ్మీ అభ్యర్థులు వైదొలగితే ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి భార్య ఇందిర, అనంతపురం జిల్లా గుత్తిలో అంజలి పేర్లను చైర్‌పర్సన్ అభ్యర్థులుగా ఆ పార్టీ అధిష్ఠా నం ప్రకటించినా వారు నామినేషన్లు వేయలేదు. ఆ పార్టీ తరపున వైసీపీకి చెందిన మరికొందరితో పాటు స్వతంత్రులు నామినేషన్లు వేశారు. వారు ఉపసంహరించుకుంటే అక్కడ ఏదవం అవుతుంది. పోటీలో ఉంటే ఏకపక్షంగా ఎన్నికలు జరుగుతాయి. ఒక పల్నాడు జిల్లా దాచేపల్లి నగర పంచాయతీలో ముగ్గురు చైర్మన్ స్థానాలకు నామినేషన్లు వేయగా వైసీపీ అభ్యర్థి, స్వతంత్ర అభ్యర్థి నామినేషన్లు తిరస్కరణకు గురిఅయ్యాయి. వైసీపీ అభ్యర్థి సెక్యూరిటీ డిపాజిట్ రూ.3 వేలు చెల్లించకపోవడంతో తిరస్కరించారు. టీడీపీ అభ్యర్థి తంగెళ్ల శ్రీనివాసరావు నామినేషన్ మాత్రమే ఆమోదం పొందింది. దాంతో ఆ స్థానం కూటమి ఖాతాలోకి చేరనుంది.



రాజంపేట మున్సిపాలిటీలోనూ టీడీపీ అభ్యర్థి ఒక్కరే చైర్మన్ రేసులో ఉండటంతో ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

**వైసీపీలో చైర్మన్ స్థానాలకే అభ్యర్థులు కరువు**

గత ఎన్నికల్లో అధికారం అండగా ప్రతిపక్ష పార్టీల నాయకు లపై హింస, బెదిరింపులకు పాల్పడి బోగస్ కేసులు పెట్టి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా వందల సంఖ్యలో స్థానాల్ని ఏకగ్రీవం చేసుకున్న వైసీపీకి భంగపాటు ఎదురైంది. కంచు కోటలుగా భావించే పులివెందుల, పుంగనూరు, కమలాపురం, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల లాంటి చోట్ల నామినేషన్ వేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు కరవయ్యారు. చైర్మన్ స్థానానికే అభ్యర్థులు ఉండరని ఆ పార్టీ నేతలు కలలోనూ ఊహించలేదు. పెట్టని కోటలుగా భావించిన నియోజకవర్గాల పరిధిలోనే అభ్యర్థులుగా నిలుస్తామని అడిగినవారే లేదు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము పాల్పడిన హింసకు ఇప్పుడు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కో వాల్సి వస్తుందనే ఆందోళన కూడా దీనికి ఒక కారణంగా భావిస్తు న్నారు. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబ గుప్పిట్లో ఉన్న పులివెందుల మున్సిపాలిటీలో సగం చోట్ల నామినేషన్ వేయలేకపోయారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పుంగనూరు కంచుకోట. దశాబ్దాలుగా ప్రత్యర్థులను అణచివేస్తూ తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శిస్తున్న అలాంటి చోట తాము పోటీ చేయడం లేదని స్వయం గా ఆయనే ప్రకటించాల్సి వచ్చింది.

## అధర్మానికి అంతం.. ధర్మానికి విజయం

- నేడు రాజకీయ మహిషాసురులకు ప్రజాతీర్పే గుణపాఠం
- జగన్ అరాచక రాజకీయాలకు రాష్ట్రంలో స్థానం లేదు
- అధికారం శాశ్వతమని విర్రవీగిన వారికి పరాభవం తప్పదు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మరోసారి బుద్ధి చెబుతారు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రాష్ట్ర ప్రజలకు విజయదశమి సందర్భంగా శుభాకాంక్షలు



అమరావతి(చైతన్యరథం): అధర్మం ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం ధర్మానిదే..అహంకారం ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా ప్రజాశక్తి ముందు తలవంచక తప్పదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు రాజకీయ పరిణామాలపై తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధిం చారు. పురాణాల్లో మహిషాసురుడి అహంకారాన్ని దుర్గాదేవి అంతం చేస్తే, ప్రజాస్వామ్యంలో రాజకీయ మహిషాసురుల అహం కారాన్ని ప్రజలే తమ ఓటుతో అణచివేస్తారని వ్యాఖ్యానించారు. అధికారం శాశ్వతమని, తాము ఆడిందే ఆట.. పాడిందే పాట అని విర్రవీగిన వారికి ప్రజాతీర్పు ఇప్పటికే తగిన గుణపాఠం చెప్పిం దన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాసే అహంకార రాజకీ యాలకు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్ ప్రతీకగా మారారని విమర్శించారు. కీచక మనస్తత్వంతో సాగించే రాజకీయాలకు, అరాచక పోకడలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు మరింత విజ్ఞతతో వ్యవహరించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే నాయక త్వానికి, ప్రజ సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. వైసీపీ రాజకీయ అహంకారాన్ని ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభి వృద్ధి, సంక్షేమం వైపు ముందుకు సాగాలని, రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

# రెండేళ్లలోనే 90 శాతం హామీలు అమలు

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- మంచి ప్రభుత్వం కనుకే ఆదరిస్తున్నారు
- ఆ ధైర్యంతోనే ప్రజలను ధైర్యంగా ఓట్లగుతాం
- బీసీలకు రిజర్వేషన్లను గొడ్డలి పార్టీ అడ్డుకుంది
- నేడు స్థానిక ఎన్నికల్లో 34 శాతం పైగా సీట్లు ఇచ్చి సామాజిక న్యాయానికి కొత్త అర్థం తీసుకొచ్చాం
- టీడీపీ నేత ఎన్‌వీఎస్ఎస్ వర్మ



మంగళగిరి(చైతన్యరథం): చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలోనే 90 శాతం ఎన్నికల హామీలను అమలు చేసి నేడు ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటుందని టీడీపీ నేత ఎన్‌వీఎస్ఎస్ వర్మ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాల్లలో తీసుకెళుతూ స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వం పరిపాలిస్తోందని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యా లయంలో సోమవారం "చెప్పాం.. చేస్తున్నాం" పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కోర్టుల్లో అడ్డంకులు సృష్టించి బీసీలకు రావాల్సిన 34 శాతం రిజర్వేషన్లను గొడ్డలి పార్టీ అడ్డుకుందని మండిపడ్డారు. బీసీలకు సముచిత స్థానం దక్కాలనే మంచి ఉద్దేశంతో చంద్రబాబు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎక్కడా తగ్గకుండా పూర్తిస్థాయిలో 34 శాతంపైగా సీట్లు ఇచ్చినట్లు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రెండు జిల్లాల పరిధిలోకి వచ్చే అత్యంత కీలకమైన ఉమ్మడి విశాఖపట్నం (అనకాపల్లితో కలిపి) అలాగే విజయనగరం మేయర్ పదవులను బీసీ మహిళా అభ్యర్థులకే కేటాయించడం బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. 2026-27 బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏకంగా రూ.51,000 కోట్లు కేటా యించింది. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేవలం మాటలకే పరిమితమయ్యారు తప్ప ఎప్పుడూ నిధులు ఇచ్చిన పాపాన పోలేదు. మైనారిటీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేస్తు న్నాం. ఇమామ్, మౌజమ్‌లకు ఇప్పటివరకు రూ.202 కోట్లు గౌరవ వేతనం కింద ఇచ్చాం. నాయీ బ్రాహ్మణులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ.25,000 పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

**నదుల అనుసంధానంతో ఎల్‌నినోకి చెక్**

పోలవరం, నదుల అనుసంధానం ద్వారా ఇబ్బందులు చాలా వరకు తగ్గాయి. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో ఇంటింటికి, 'అమృత్' పథకం ద్వారా పట్టణాల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన కుళాయి నీటిని అందిస్తున్నారు. రాష్ట్రంలో రూ.30 వేల కోట్లతో 27 లక్షల కుటుంబాలకు తాగునీటి కుళాయిలు అందించడమే కాకుండా, 'అమృత్' పథకం ద్వారా రూ.10,319 కోట్లతో పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, చెరువుల అభివృద్ధి పనులు చేయడం జరిగిం ది. 2019 నుంచే చంద్రబాబు పరిపాలన కనుక నిరంతరం కొనసాగి ఉంటే ఈపాటికి రాష్ట్రమంతా పోలవరం నీళ్లతో సస్యశ్యామలంగా మారేది. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పక్కన పెట్టేసింది. కానీ, ఈరోజు చంద్రబా బు అధికారంలోకి వచ్చాక పోలవరం పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. అలాగే పట్టిసీమ, వెలుగొండ, పురుషోత్తపట్నం లాంటి ఎన్నో ప్రాజెక్టుల ద్వారా నదుల అనుసంధానం పనులు చేయడం జరిగింది. పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా నేరుగా విశాఖ పట్నం వరకు నీటిని అందించడం జరిగింది. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు మళ్ళించి సాగునీరు ఇస్తున్నారు. దీనికి సంబంధించి చంద్రబాబు గారే స్వయంగా నీటిని వదిలి పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిం చారు. ఎల్‌నినో సమయంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగానే ఆలోచించి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకున్నారని వివరించారు.

**రాజధాని అభివృద్ధితో సంపద సృష్టి**

"మరోవైపు సంపద సృష్టి, ఉద్యోగాలు, ఉపాధి కల్పనకు కేంద్రంగా ప్రజా రాజధాని అమరావతి నిలుస్తోంది. 2019లోనే చంద్రబాబు పరిపాలన కొనసాగి ఉంటే ఒక చక్కటి రాజధానిని చూసి మనమందరం గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉండేది. రాజధాని నిర్మాణానికి కేటాయించిన భూములు పోను మిగిలిన భూముల ద్వారా దాదాపు మూడు లక్షల కోట్ల రూపాయల నిధులు మిగిలేవి. ఆ మిగిలిన నిధులతో రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉండేది. నేడు రాజధాని పనులు చాలా వేగంగా సాగుతున్నాయి. ఆఫీసర్స్ క్వార్టర్స్, సీఆర్‌డీఏ భవనం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్స్ లాంటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు 40 శాతం వరకు పూర్తయ్యాయి. మిగిలిన భవనాలన్నీ ఫౌండేషన్ దాటి పైకి వస్తున్నాయి. మరో ఏడాదిలో రాజధాని రూపురేఖలు ఓ కొలిక్కి వస్తాయి. 2026-27 సంవత్సరంలో వైద్య ఆరోగ్య రంగానికి రూ.19,000 కోట్లు కేటాయించగా..అందులో కేవలం ఎన్టీఆర్ వైద్య సేవకే రూ. 4,000 కోట్లు కేటాయించారు. విద్యా రంగంలో సమూల మార్పు లు తీసుకొచ్చాం. ఎప్పుడూ లేని విధంగా మెగా పేరెంట్స్ మీటిం గ్‌లు నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నో అడ్మిషన్స్ బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేశాం. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ ద్వారా 16,352 ఉద్యోగాలను భర్తీ చేశామని వివరించారు.

**నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం**

"గత గొడ్డలి పార్టీ హయంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గింది. ప్రతి జిల్లాలో సైబర్ పోలీసుస్టేషన్ల ఏర్పాటు, గంజాయి, డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడంతో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలందరూ ప్రశాంతంగా, ఆనందం గా జీవిస్తున్నారు. రాష్ట్రంలో రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే లైన్లు, గృహ నిర్మాణ పనులు చాలా వేగంగా జరుగు తున్నాయి. గత ప్రభుత్వంలో పాడైపోయిన 20,000 కిలోమీట ర్ల రోడ్లకు మరమ్మతులు చేయగా, ఈ రెండున్నర ఏళ్లలోనే ఏకంగా 31,600 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. అంతేకాకుండా రూ.80,000 కోట్ల విలువైన జాతీ య రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సొంతింటి కల నిజం చేసేలా 5.5 లక్షల గృహ ప్రవేశాలు చేయించడంతో పాటు, కొత్తగా మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఉత్తరాంధ్రలో అల్లూరి సీతారామరాజు ఎయిర్‌పోర్టును నిర్మించి ప్రజలకు అంకితం చేశాం. విశాఖ రైల్వే జోన్ సాధన, స్టీల్ ప్లాంట్ పరిరక్షణతో పాటు, ప్రతి 50 కిలోమీటర్లకు ఒక హార్బర్ నిర్మించి వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నాం. రాయలసీమలో హార్టికల్చర్ (ఉద్యానవన) కోసం రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నాం. మంత్రి నారా లోకేష్‌ప్రపంచ దేశాలన్నీ తిరిగి ఎంతో కష్టపడి పెట్టుబడులు తీసుకురావడంతో పాటు, యువత కు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలను సృష్టిస్తున్నారు. "చెప్పాం.. చేస్తున్నాం" అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబా బు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిజా యితీగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# రూ.2 కోట్ల 'నగర వనం' నిధుల గోల్‌మాల్

- మాచర్ల ఫారెస్ట్ రేంజ్‌లో ఎఫ్‌ఆర్వో నిర్వాకం
- భూ రికార్డుల మార్చి ఇతరుల పేరిట ఆన్‌లైన్
- తన పేరుతో సొంత చెల్లి రుణం తీసుకుని మోసం
- అండగా నిలవాల్సిన బావే ఆస్తి కాజేశాడు
- ప్రజావినతుల దినంలో బాధితుల గోడు
- అర్జీలు స్వీకరించిన హజ్ చైర్మన్ హసన్‌బాషా



మంగళగిరి(చైతన్యరథం): మాచర్ల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం 'నగర వనం' కోసం మంజూరు చేసిన రూ.2 కోట్ల నిధుల్లో భారీగా అవినీతి జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో భారీగా నిధులు దుర్వినియోగమైనట్లు తేలింది. ఈ మేరకు పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన ఆవులమంద రామస్వామి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవా రం ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ఆయన వివరిస్తూ ఎఫ్ఆర్వో ఒత్తిడి వల్లే తాము రూ.50.59 లక్షలు ఆయనకు అప్పగించామని స్థానిక బీట్, సెక్షన్ అధికారులు రాతపూర్వకంగా వాంగ్మూలమిచ్చారని తెలిపారు. ఎం.బుక్, క్యాష్ బుక్ నమోదు చేయకుండానే రూ.60 లక్షలు డ్రా చేశారు. బయట రూ.900 పలికే మొక్కలను ఒక్కో దానికి రూ.8,500 చొప్పున, రూ.50 వేల వెదురు కౌంటర్‌కు రూ.1.30 లక్షల చొప్పున అక్రమ బిల్లులు పెట్టారు. ప్రభుత్వ జీపును పక్కనపెట్టి సొంత కారుకు డీజిల్ బిల్లులు డ్రా చేసుకోవడంతో పాటు రిజర్వ్ ఫారెస్ట్ నుంచి 100 ట్రాక్టర్ల మట్టిని అక్రమంగా తరలించారు. అటవీ జంతువుల వేటను అడ్డుకోవడంలో విఫలమయ్యారు. విజిలెన్స్ నివేదికల ఆధా రంగా ఫారెస్ట్ రేంజ్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ బాషాకు ఫిర్యాదు చేశారు.

**తన భూమిని మరొకరికి ఆన్‌లైన్ చేశారు**

మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం నాగరాజుకుంట గ్రామానికి చెందిన జల్లెల నాగిరెడ్డి భూ అక్రమాలపై ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలో సర్వే నంబర్ల వారీగా 4.65 ఎకరాలు, 1.90 ఎకరాలు, 1.30 ఎకరాల విస్తీర్ణంలో సొంత వ్యవసాయ భూమి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఎలాంటి హక్కులు లేకపో యినా తన భూమిని జల్లెల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పేరిట రెవెన్యూ రికార్డుల్లో అక్రమంగా ఎక్కించారు. అదేవిధంగా లక్ష్మిరెడ్డి, శేఖ రరెడ్డి కుమారుడి పేరిట మరో 90 సెంట్ల భూమిని కూడా తారు మారు చేసి ఆన్‌లైన్ చేశారు. అసలైన హక్కుదారుడినైన తనను కాదని సంబంధం లేని వ్యక్తుల పేర్లతో పట్టాదారు పాసుపుస్తకాలు, రెవెన్యూ రికార్డులను నమోదు చేయడంతో తీవ్ర మానసిక ఆందో ళనకు గురవుతున్నాను. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**సొంత చెల్లి మోసగించింది**

అనంతపురానికి చెందిన కాలసముద్రం నాగమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. హిందూపురం పాలిటెక్నిక్ కళాశాలలో 2022 నుంచి రికార్డ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేస్తున్నాను. అయితే తనకు ఏ మాత్రం సమాచారం లేకుండా తన సొంత చెల్లి హౌసిం గ్ లోన్, రిటైర్మెంట్ ఫండ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ తదితర విషయాల్లో దుర్వినియోగానికి పాల్పడింది. గత ఏడాది నవంబరు 29న అనంతపురం సాయినగర్ ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌కు వెళ్లి లోన్ వడ్డీ తగ్గింపు గురించి విచారించగా తన పేరిట లోన్ తీసుకున్నట్లు తెలిసి నిర్ఘాంతపోయాను. ఎంత మొత్తం తీసుకున్నావు అని ప్రశ్నిస్తే ఏమీ తెలియనట్లు తప్పించుకుంటూ మానసికంగా పిచ్చి దానిగా చిత్రీకరిస్తూ వేధింపులకు గురిచేస్తోంది. ఈ మానసిక వేదన భరించలేక తాను ఆత్మహత్యాయత్నం చేసినప్పటికీ కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్ ఎవరూ కూడా పట్టించుకోలేదని తెలిపింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఆస్తి, పత్రాలు ఇప్పించాలని వితంతు ఫిర్యాదు**

గుంటూరు జిల్లా తాడికొండ గ్రామానికి చెందిన కలవకొలను లక్ష్మీ తిరుపతమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ కుటుంబం గత 50 ఏళ్లుగా తమ గ్రామంలో నివసిస్తోంది. తన భర్త కలవకొలను బాబు సుమారు 9 సంవత్సరాల క్రితం మరణిం చారు. తమకి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. భర్త మరణానంతరం ఎలాంటి ఆధారం లేకపోవడంతో తన ముగ్గురు పిల్లలతో కలిసి పుట్టింట్లో ఆశ్రయం పొందుతున్నాం. తన భర్త మరణించిన సమ యంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం తమ కుటుంబానికి రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందించింది. అయితే తమ బావ ఆ మొత్తా న్ని తనదేనని చెప్పి బ్యాంకు నుంచి డ్రా చేయించి ఖర్చుల నిమిత్త మంటూ సొంతానికి వాడుకున్నారు. తమకు రావాల్సిన న్యాయ బద్ధమైన ఆస్తి, సంబంధిత పత్రాలు ఇప్పించాలని కోరుతూ గతంలో పోలీసులను ఆశ్రయించాను. స్థానిక గ్రామ పెద్దమనిషి యెదూరి హనుమంతరావు సమక్షంలో పంచాయితీ నిర్వహించి తన రావాల్సిన ఆస్తి, పత్రాలు ఇచ్చేయాలని సూచించినప్పటికీ తన బావ వాటిని ఇచ్చేందుకు నిరాకరిస్తూ మొండికేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఇంటి ఆక్రమణకు యత్నం..ఆపై దాడి**

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన పచ్చిగోళ్ళ మరియమ్మ సమస్యను వివరిస్తూ తనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ముగ్గురికీ వివాహాలు జరిగాయి. భర్త నుంచి తనకు సంక్రమించిన ఇంటిని ఇద్దరు కుమారులకూ పంచి ఇచ్చి ఇంటి వెనుక ఉన్న చిన్న రేకుల షెడ్డులో ఒంటరిగా జీవిస్తున్నాను. అయితే తన రెండో కోడలైన జాసిలిన్ బంధువులు పల్లె మార్తమ్మ, పచ్చిగోళ్ళ జ్యోతి, పచ్చిగోళ్ళ ఎలియా, పచ్చిగోళ్ళ విసయ్య, పల్లె రామరాజు, పల్లె చిన్నబాబు తదితరులు తను ఉంటున్న ఇంటిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. ఇంటిని వదులు కోవడానికి నిరాకరించడంతో ఒంటరిగా ఉంటున్నానన్న అదును చూసుకుని బూతులు తిడుతూ తీవ్రంగా దాడి చేసి కొట్టారు. చంపేస్తామని బెదిరింపులకు కూడా పాల్పడ్డారు. దాడి చేసిన వారి లో గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు ఉన్నారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు పోలీసులను ఆశ్రయించిన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిం చాలని కోరారు.

**భూమికి పట్టా, పాసుపుస్తకం అందించాలి**

కర్నూలు జిల్లా కౌతాళం మండలం ఎరిగేరి గ్రామానికి చెందిన ఎ.చిన్న వీరేష్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 364-బీలో గల 3.05 ఎకరాల విస్తీర్ణంలో తమ కుటుంబం గత 50 ఏళ్లు గా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఇన్నేళ్లుగా సాగులో ఉన్నప్ప టికీ ఈ భూమికి సంబంధించి ఇప్పటివరకు పట్టా, పాసు పుస్తకం అందలేదు. వీటి మంజూరు కోసం ఏళ్ల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి పరిష్కారం లభిం చలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

# డ్రగ్స్ కేసులో దొరికిన వైసీపీ నేత రోకళ్ల సత్య

- నాడు పులగం కొండారెడ్డిని కాపాడినట్లే..
- నేడు ఆయనను కూడా కాపాడుతున్నారా?
- రాష్ట్రాన్ని 'గంజాయి ఆంధ్రప్రదేశ్'గా
- మార్చిన ఘనత జగన్‌రెడ్డిదే
- ద్వారంపూడి ముఠా డ్రగ్స్ దందాలపై
- జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి
- ఎమ్మెల్యే బండారు శ్రావణి డిమాండ్



అమరావతి (చైతన్యరథం): కాకినాడలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి రైట్ హ్యాండ్‌గా తిరుగుతూ ఆయన అక్రమ బియ్యం మాఫియాను, కాకినాడ పోర్టు దందాలను, చీకటి సెటిల్మెంట్లను నడిపించిన మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యనారా యణ బ్యాంకాక్ నుంచి తెచ్చిన కోట్ల రూపాయల సింథటిక్ డ్రగ్స్‌తో డీఆర్ఐ అధికారులకు అడ్డంగా బుక్కయ్యాడని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు. విచారణ గదిలోనే తన వెనుక ఉన్న ఆ అసలు బిగ్‌బాస్‌ల పేర్లు ఎక్కడ కక్కాల్సి వస్తుందోనన్న ప్రాణ భయంతో కడుపులో పొడుచుకుని ఆత్మహత్యాయత్నం చేశాడంటే ఈ రాకెట్ వేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌లోని ఏ గది వరకు పాకాయో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. ఓ సాధారణ వార్డు స్థాయి నేతకు అంతర్జాతీయ డ్రగ్ మాఫియాతో లింకులు, బ్యాంకా క్ నుంచి కోట్ల రూపాయల డ్రగ్స్ దిగుమతి చేసుకునే ఆర్థిక స్తోమత ఎక్కడిదని ప్రశ్నించారు. ఆ ఫండింగ్ వెనుక ఉన్న అసలు బడా బాబులు ఎవరు? అంతర్జాతీయ డ్రగ్స్ నేరంలో కేరళ హైకోర్టే బెయిల్ నిరాకరించి జైలుకు పంపితే నేటికీ రోకళ్ల సత్యనారా యణను వైసీపీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదు? అని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులో దొరికిన పులగం కొండారెడ్డిని గుండెలకు హత్తుకున్నట్టే... ఇప్పుడు ఈ అంతర్జాతీయ స్మగ్లర్ సత్యనారాయణను కూడా చంకనెక్కించు కోవడానికి తాడేపల్లి ప్యాలెస్‌కు అందిన వాటాలు ఎన్నో జగన్ రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా చెప్పాలని నిలదీశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్ మాఫియాను పెంచి పోషించి అమాయక యువత ఆత్మహత్యలకు కారణమైందని ధ్వజమెత్తారు.

**కూటమి పాలనలో డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ఉక్కుపాదం మోపుతోంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఏర్పాటైన మంత్రుల కమిటీ నిరంతర పర్యవేక్షణలో గంజాయి సాగును సమూలంగా తుడిచిపెట్టే 'జీరో కల్టివేషన్'ను పక్కాగా అమలు చేస్తూ ఇప్పటివరకు 9,478 మంది డ్రగ్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు వివరించారు. 75 మంది పెద్దలపై కఠినమైన ఎన్‌డీపీఎస్ చట్టాన్ని ప్రయోగించాం. రాష్ట్ర వ్యాప్తంగా 858 డ్రగ్ హాట్‌స్పాట్లను గుర్తించి 85 చెక్‌పోస్టులు, డ్రోన్ నిఘా, 'ఈగిల్ ట్రైన్స్', మెడికల్ షాపుల దందాలపై 'గరుడ' ఆపరేషన్లతో మాఫియా నడ్డి విరిచాం. దీంతో పాటు భవిష్యత్ తరాలను కాపాడుకోవడానికి 40,000 ఈగిల్ క్లబ్స్, 18,400 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన సదస్సులు, 56 డీ-అడిక్షన్ సెంటర్లు మరియు 1972 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్‌ను విజయవంతంగా నడుపు తున్నాం. అధికారం అండతో డ్రగ్స్ దందాలు నడిపి యువత జీవితాలను నాశనం చేసిన వైసీపీ పెద్దలను చట్టం ముందు నిలబెట్టి ఎంతటి వారినైనా సరే జైలు ఊచలు లెక్క బెట్టించే వరకు మా ప్రభుత్వం విశ్రమించదని స్పష్టం చేశారు.

# ముగింపు దశకు విజయవాడ ఉత్సవ్

- నేడు కళాకారులతో భారీగా దసరా కార్నివాల్
- గత ఏడాది కంటే గొప్ప హంగులతో నిర్వహణ
- ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరు



విజయవాడ(చైతన్యరథం): శరన్నవరాత్రుల నేపథ్యంలో ఇంద్ర కీలాద్రిపై దసరా ఉత్సవాలు, కృష్ణానదీ తీరాన విజయవాడ ఉత్సవ్ వైభవంగా జరుగుతున్నాయని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. మంగళవారంతో ఈ రెండు ఉత్సవాలు ముగింపు ఘట్టానికి చేరుకుంటాయని చెప్పారు. సోమవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలు, ఉత్సవాలకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారని వివరించారు. మంగళవారం ముగింపు ఉత్సవాల సందర్భంగా మరిన్ని హంగులతో కార్నివాల్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గత ఏడాది కంటే భిన్నంగా, గొప్పగా ఈ కార్నివాల్ ఉంటుందని వివరించారు. ఈ దసరా సమయంలో వివిధ వేషధారణలు, కళా ప్రదర్శనలు చూస్తుంటామని..అటువంటి వారిని ఓ చోటకు చేర్చి ఈ కార్నివాల్ నిర్వహిస్తున్నామని వివరించారు. దీనికి తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు వస్తున్నా రని పేర్కొన్నారు. ఏలూరు రోడ్ ఎస్ఆర్ఆర్ కళాశాల వద్ద మంగ ళవారం జరిగే కార్నివాల్‌కు సీఎం చంద్రబాబు హాజరవుతారని చెప్పారు. అమ్మవారి అలంకారాలు, ప్రత్యేకంగా సిద్ధం చేసిన రథం, 40 మంది కళాబృందాలతో ఈ కార్నివాల్ ఉంటుందని తెలిపారు. ఇది ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి విశాలాంధ్ర మీదగా ఇందిరాగాంధీ స్టేడియం వరకు సాగుతుందని వివరించారు. బీఎస్ఎన్ఎల్ వద్ద ఏర్పాటు చేసిన వేదికపై సీఎం చంద్రబాబుతో పాటు ఇతర అతిథులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఇక కళాకా రులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తు న్నామని చెప్పారు. అమ్మవారి భక్తులతో పాటు ప్రజలకు ఆహ్వానం పలుకుతున్నామని వివరించారు. పక్క జిల్లాల నుంచి కూడా ప్రజ లు తరలివచ్చి ఈ అద్భుతమైన ప్రదర్శనలు తిలకించాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతల అసత్య ప్రచారం

● విజయనగరం మేయర్ అభ్యర్థితో కలిసి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు



విజయనగరం (చైతన్యరథం): పేద, మధ్యతరగతి ప్రజల పొట్ట కొట్టే విధంగా వైసీపీ పాలనలో అందరికీ భోజనం పెట్టే అన్న క్యాంటీన్లను మూసి వేశారని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఆరోపించారు. విజయనగరం నగరపాలక సంస్థలో కూటమి విజయనగరం మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవితో కలిసి 22, 23, 24, 25 డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధిని చూసి తట్టుకోలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రెండేళ్ల పాలనలో విజయనగరం నియోజకవర్గంలో సుమారు రూ.570 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె ప్రకటించారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ నాయకులకు సవాల్ చేశారు. అనంతరం మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అదితి నాయకత్వంలో ప్రజలకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రజలంతా తమ కుటుంబంలో సభ్యులుగా భావించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు ఐవీపీ రాజు, అవనపు విజయ్, గంట రవి, అభ్యర్థులు శిరీష, శ్రీకాంత్, రజిని తదితరులు ఉన్నారు.

# “చెప్పాం! చేస్తున్నాం!!” పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ తోయక

● ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో సోమవారం నాడు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి “చెప్పాం! చేస్తున్నాం!!” అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, పోట్నూరు వెంకటనాయుడు, గుల్లిపల్లి



సుదర్శన్ రావు, తోయక దామోదర్, రాజు, శరత్, శ్రీనివాసరావు, తమ్మయ్య, ముసురు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిన వన్నీ చేశాం.. రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి చెప్పనివీ చేస్తున్నాం

●‘చెప్పాం.. చేస్తున్నాం’ ప్రచార పత్రాలు ఆవిష్కరించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): విజయం అంటే కేవలం రాజకీయ ప్రత్యర్థులపై గెలవడం కాదు.. ప్రజల మనసులు గెలవడం.. వారి ఆశలు, ఆకాంక్షల్ని నిజం చేయడమేనని కూటమి ప్రభుత్వం ఆచరణలో నిరూపించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన కూటమి ప్రభుత్వం 26 నెలల పాలనను పురస్కరించుకొని ‘చెప్పాం..చేస్తున్నాం’ పేరిట చేపట్టిన ప్రచారానికి సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను జనసేన ఇంచార్జి తోట రాజమేష్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు అడకా స్వాములు, చిలకలూరిపేట మున్సిపాలిటీ కూటమి చైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరితో కలిసి ఆవిష్కరించారు.

**గెలవలేమని తెలిసే... జగన్ ఎన్నికల్ని హింసాత్మకంగా మార్చే దురాలోచన చేశాడు**

కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో తమకు ప్రజల మద్దతు లభించదని గ్రహించే గొడ్డలిపార్టీ వెనకడుగు వేసిందని, ఈ నిజం ఆ పార్టీ అధినేత జగన్ కు ముందే తెలుసునని ప్రత్తిపాటి చెప్పారు. వాస్తవపరిస్థితిని గమనించే ఎన్నికల ప్రక్రియను హింసాత్మకంగా మార్చి, రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి ఎన్నికల్ని ఆపాలన్న దురాలోచనతో జగన్ కుట్రలకు తెరలేపాడన్నారు. జగన్ హింసను నమ్ముకుంటే కూటమి ప్రభుత్వం శాంతి, స్వేచ్ఛలకు విలువ ఇచ్చిందని, ప్రజలకు సరైన భద్రత, భరోసా కల్పించిందని ప్రత్తిపాటి చెప్పారు.

**చెప్పిన వన్నీ చేశాం.. చెప్పనివి చేస్తున్నాం..**

ఎన్నికలకు ముందు చెప్పిన వాటితో పాటు.. చెప్పని వాటిని కూడా తమ ప్రభుత్వం అమలు చేసిందని, చెప్పినవి చెప్పినట్టు అన్నింటినీ అమలు చేసినందునే ప్రజలు కూటమి అభ్యర్థుల విజయాన్ని ముందే ఖరారు చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రెండేళ్ల రెండునెలల కూటమి పాలనలో అన్నివర్గాలకు రెట్టింపు సంక్షేమం అందిందని, రాష్ట్రం రెండింతల అభివృద్ధి సాధించిందని ఆయన తెలిపారు.

**వైసీపీ నేతలు జగన్ నైజాన్ని గ్రహించకుంటే సర్వం కోల్పోతారు.**

జగన్ నమ్ముకుంటే తమ జీవితాలు కూడా అథోగతి పాలవుతాయనే వాస్తవాన్ని వైసీపీ శ్రేణులు గ్రహించాలని, తమ నాయకుడి నైజం తెలుసుకోకుంటే చివరకు వారు సర్వం కోల్పోయి రోడ్డున పడటం ఖాయమని ప్రత్తిపాటి తెలిపారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్లు కొట్టేసి, తన అవినీతికి సహకరించిన అధికారులు, నాయకుల్ని జైళ్లకు పంపించిన జగన్ గత చరిత్రను మర్చిపోకూడదన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులదే విజయం : హోంమంత్రి



విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ విజయం సాధిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత ధీమా వ్యక్తం చేశారు. సోమవారం విజయనగరం జిల్లా కేంద్రంలోని తెదేపా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ప్రచారం, సమన్వయం, క్షేత్రస్థాయి కార్యాచరణపై జిల్లా ఎన్నికల ఇంఛార్జ్, రాజ్యసభ ఎంపీ చింతకాయల విజయ్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తెదేపా జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జునతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమిలో ఉన్న తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సోదర భావంతో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అనిత కోరారు. నెల్లిమర్ల, ఎస్. కోటలో పార్టీల మధ్య సమన్వయంపై ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, కోళ్ల లలిత కుమారితో వారు చర్చించారు. పార్టీల అధిష్ఠానాల నిర్ణయాలను అందరూ కలిసికట్టుగా అమలు చేయాలని కోరారు.

# టీడీపీలోకి వైసీపీ శ్రేణులు.. ఉయ్యాలపేట నుంచి 15 కుటుంబాల చేరిక!

●నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో పార్టీలో చేరిక



కోటబొమ్మాళి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని టీడీపీ వర్గాలు తెలిపాయి. టెక్కలి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లోనూ ఈ చేరికలు కొనసాగుతున్నాయి. సోమవారం నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో నందిగాం మండలం ఉయ్యాలపేట గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా గేదెల అప్పన్న, గేదెల మల్లేసు, మధు, లక్ష్మీనారాయణ, రాజేష్, కామేష్, గంగాధర్, హరికృష్ణ, శ్యామ్‌సుందర్, అప్పన్న తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఉయ్యాలపేటకు చెందిన 15 కుటుంబాలు టీడీపీలో చేరడంతో గ్రామంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని టీడీపీ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బాలగం కరుణకు ఫామ్ - బి అందజేత



విశాఖపట్నం (చైతన్యరథం) : పార్వతీపురం మన్యం జిల్లా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపికైన బాలగం కరుణకు ఫామ్-బి అందజేశారు. విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ అధిష్ఠానం నుంచి ఫామ్-బి అందుకున్న రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రతో కలిసి అభ్యర్థి బాలగం కరుణకు ఫామ్-బి అందజేశారు. జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

# ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో పార్టీలోకి చేరికలు



ఆనందపురం (చైతన్యరథం): విశాఖ జిల్లా ఆనందపురం గ్రామపంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసిన మీసాల పైడిరాజు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పైడిరాజుతో పాటు వార్డు సభ్యులు, సుమారు 200 మంది కార్యకర్తలు టీడీపీలో చేరినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అనుచరులతో కలిసి టీడీపీలో చేరినట్లు పైడిరాజు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఆనందపురం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

# ఏపీలో మరో 2 రోజులు మద్యం షాపుల బంద్

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులకు వరుసగా షాకులు తగలబోతున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరుసగా మద్యం షాపుల్ని మూసి ఉంచాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వరుస ప్రకటనలు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో మద్యం దుకాణాలను మున్సిపల్ ఎన్నికల సమయంలో రెండు రోజుల పాటు మూసి ఉంచాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఇవాళ మరో రెండు రోజుల పాటు మద్యం షాపుల్ని బంద్ చేయబోతున్నట్లు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు.

## రామచంద్రపురంలో "చెప్పాం! చేస్తున్నాం!!" ప్రచార కార్యక్రమం

**●ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం : ఎంపీ సానా సతీష్‌బాబు**



రామచంద్రపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో రామచంద్రపురంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు "చెప్పాం! చేస్తున్నాం!!" ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని ఎంపీ పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అక్టోబర్ 19 నుంచి 27 వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "చెప్పాం! చేస్తున్నాం!!" నినాదంతో ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో యువతరం భాగస్వామ్యం కావాలి

**●గుడ్లవల్లేరు వైసీపీకి బిగ్ షాక్...200 మందితో టీడీపీలో చేరిన సీనియర్ నేత దుగ్గిరాల శేషుబాబు**

**●పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

గుడ్లవల్లేరు (చైతన్యరథం): గుడ్లవల్లేరు మండలంలో వైసీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ నాయకుడు దుగ్గిరాల శేషుబాబు ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ కార్యకర్తలు, యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. అంగలూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పండుగ వేళ పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు టీడీపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ముందుగా అంగలూరు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు గ్రామ పొలిమేరలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దుగ్గిరాల శేషుబాబు అనుచరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో ఆయనను గ్రామంలోని ప్రధాన కూడలికి తీసుకువచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుగ్గిరాల శేషుబాబుతో పాటు ఆయన అనుచరులకు ఎమ్మెల్యే రాము టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనుభవజ్ఞుడైన సీనియర్ నాయకుడు దుగ్గిరాల శేషుబాబు తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరడంపై కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ...** ఎన్నికల అనంతరం పార్టీలో చేరికల విషయంలో తాము ప్రత్యేకంగా సంయమనం పాటించామని తెలిపారు. సమాజంలో గౌరవప్రదమైన వ్యక్తులుగా గుర్తింపు పొందినవారు, ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే వారిని మాత్రమే పార్టీలోకి ఆహ్వానించాలన్నది తమ అభిమతమని స్పష్టం చేశారు. దుగ్గిరాల శేషుబాబు వంటి అనుభవజ్ఞులైన నాయకులు, ప్రజలతో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తులు పార్టీలోకి రావడం గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని రాము పేర్కొన్నారు. మంచి వ్యక్తులను, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే నాయకులను సాదరంగా ఆహ్వానిస్తామని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారికి మాత్రం పార్టీలో ప్రాధాన్యం ఉండదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. కష్టకాలంలోనైనా, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకులు, కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని పేర్కొన్నారు.

## ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తోనే గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి: దేవినేని ఉమా

**●మండపేట మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**



మండపేట (చైతన్యరథం): ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా మండపేటలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రుడా చైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి దేవినేని ఉమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత, అనుసరించాల్సిన వ్యూహాలు, వార్డుల వారీగా ప్రచార నిర్వహణ, ఓటర్లను చైతన్యపరిచే అంశాలపై నాయకులతో చర్చించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని దేవినేని ఉమా అన్నారు. ఇదే తరహాలో స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తే గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు. మండపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడమే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి వేగుళ్ల అజయ్ కుమార్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బీ-ఫారాలను అందజేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని దేవినేని ఉమా పిలుపునిచ్చారు.

## వినుకొండ చైర్మన్ స్థానంతో సహా 36కు 36 వార్డులు గెలుస్తాం

**●అసెంబ్లీ ఫలితాలే పునరావృతం అవుతాయి : చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ధీమా**

వినుకొండ (చైతన్యరథం): వినుకొండ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి చైర్మన్ అభ్యర్థి చెరుకుంపాలెం షమీంఖాన్ తో సహా, 36 వార్డులకు 36 వార్డులనూ కూటమి అభ్యర్థులే గెలుచుకుంటారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ.. జనసేన నాలుగు వార్డుల్లో, తెలుగుదేశం పార్టీ 29 వార్డుల్లో, భారతీయ జనతా పార్టీ మూడు వార్డుల్లో పోటీ చేస్తున్నాయని, మొత్తం 36 స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెరుకుంపాలెం షమీమ్ ఖాన్‌తో పాటు 36 వార్డుల కూటమి అభ్యర్థులనూ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**అసెంబ్లీ ఫలితాలే పునరావృతం అవుతాయి**

గతంలో బొల్లా బ్రహ్మనాయుడు హయాంలో జరిగిన అరాచకాలను ప్రజలు మరిచిపోలేదని జీవీ ఆంజనేయులు విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. మాటలు చెప్పి ప్రజలను మోసగించే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులు రౌడీలు, షీటర్లు కాదని, ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చిన మంచి వ్యక్తులని పేర్కొన్నారు.



**దొంగల పార్టీతో కలిసిన సీపీఐ**

సీపీఐ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కలవడంపై జీవీ ఆంజనేయులు విమర్శలు గుప్పించారు. దొంగల పార్టీగా తాను అభివర్ణించిన వైసీపీలో సీపీఐ కలవడంపై ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాల గురించి సీపీఐ గతంలో ఎందుకు ఆలోచించలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందని తెలిపారు.

**ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కొత్త పింఛన్లు, ఇళ్లు**

ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని, ఇళ్లను కూడా అందిస్తామని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు అందిస్తామని తెలిపారు. పేదల సంక్షేమం, వారి సొంతింటి కల నెరవేర్చడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయదుందుభి మోగించాలి



కొవ్వూరు (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పార్టీ పరిస్థితి, ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల విజయానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులతో మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు చర్చించారు. చాగల్లు మండలం చాగల్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయదుందుబి మోగించబోతున్నారని, ఓటమి భయంతో గొడ్డలి పార్టీ నేతలు పోటీ కూడా చేయడం లేదని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి బలాన్ని చాటేలా ప్రతి గ్రామంలో సమర్థవంతమైన కార్యాచరణతో ముందుకు సాగాలని, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలు వంద శాతం విజయం సాధించాలి : గన్ని వీరాంజనేయులు

భీమడోలు (చైతన్యరథం): భీమడోలు కాంపు కార్యాలయంలో చెప్పాం చేస్తున్నాం అంటూ పాత్రికేయుల సమావేశం నిర్వహించి చేసిన పనులను ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు వివరించారు. ప్రస్తుతం కార్పొరేషన్లు నగర పంచాయితీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో జెడ్పీటీసీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు ఎన్నికలు మరియు సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల అన్నింటిలోను మనం 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాలి. అలా సాదించాలంటే మనం చేసినవి చెప్పుకోవాలి అవి అన్నీ ప్రజలకు వివరంగా తెలియజేయాలి. పోలవరం 2027న జాతికి అంకితం చేస్తాం అలాగే అమరావతి నగర నిర్మాణం కోసం శరవేగంగా అడుగులు వేస్తున్నాము. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో పాడైపోయిన అన్ని రోడ్లను బాగు చేస్తున్నాము గ్రామాలలో దాదాపు 75 కిలోమీటర్లు రోడ్లు వేశాము ఇంకా 105 కిలోమీటర్లు వేయాలని కూడా వేస్తామని, పింఛన్ రూపేణా నియోజకవర్గంలో 430 కోట్లు విడుదల చేశామని, తల్లికి వందనం పేరిట 92 కోట్లు అందజేశామన్నారు. అన్నదాతా సుఖీభవ పేరిట రైతులకు 40 కోట్లు అందజేశాం. దీపం పథకం ద్వారా 1.96 లక్షలు సిలెండర్లు అందజేశాం. స్త్రీ శక్తి ద్వారా ఇప్పటీ వరకు 26 లక్షల ఉచిత బస్సు ప్రయాణాలు అందజేశాం. వీధిలైట్లు వేస్తున్నాం, మాజిక్ డ్రైయిన్లు నిర్మిస్తున్నాం. ప్రతి ఇంటికి త్రాగునీటి అందించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రతి గ్రామాన్ని ప్రధాని రహదారికి కనెక్ట్ చేసేమ్దుకు కృషిచేస్తూ రహదార్లు నిర్మిస్తున్నాం. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఒక పక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధికి బాటలు వేస్తున్నాం. ప్రజలందరికి ఈ అభివృద్ధి పనులను వివరించాలని అన్నారు అలాగే ప్రజలు కూటమిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చెప్పాం చేస్తున్నాం అనే గోడ పత్రికను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల తెలుగుదేశం నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యం : ఎంపీ కేశినేని శివనాథ్

●విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ విజయమే లక్ష్యంగా కూటమి సమష్టి కార్యాచరణ

●స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై కేశినేని చిన్ని, వంగవీటి రాధాకృష్ణ, బుద్దా వెంకన్న, పట్టాభి కీలక సమావేశం



విజయవాడ (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని కూటమి నేతలు నిర్ణయించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని కార్యాలయంలో సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, వంగవీటి రాధాకృష్ణ, బుద్దా వెంకన్న, పట్టాభి సమావేశమై ఎన్నికల వ్యూహం, వార్డుల వారీగా ప్రచార ప్రణాళిక, అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... విజయవాడ మేయర్ అభ్యర్థిగా వంగవీటి రాధాకృష్ణ బరిలోకి దిగడం కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు. వంగవీటి కుటుంబానికి విజయవాడ రాజకీయాల్లో ప్రత్యేకమైన చరిత్ర, గుర్తింపు ఉన్నాయని పేర్కొన్నారు. తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమి తరపున రాధాకృష్ణను మేయర్ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల అందరూ సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాధాకృష్ణ యువకుడని, విజయవాడ మేయర్ పదవికి సరైన అభ్యర్థి అని అభిప్రాయపడ్డారు. ఆయన సుమారు రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. విజయవాడ చరిత్రలో రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచేలా కూటమి నేతలు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. నేటి నుంచి కూటమి నేతలంతా కలిసికట్టుగా ప్రతి వార్డులో పర్యటించి అభ్యర్థుల విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తారని వెల్లడించారు. ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.

**వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ...** విజయవాడ మేయర్ అభ్యర్థిగా కూటమి తరపున బరిలోకి దిగుతున్న వంగవీటి రాధాకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యాచరణపై నేతలతో చర్చించారు. విజయవాడ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి ఉన్న ప్రత్యేక గుర్తింపు నేపథ్యంలో ఆయన అభ్యర్థిత్వంపై కూటమి శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

**బుద్దా వెంకన్న మాట్లాడుతూ...** కూటమి నేతల సమావేశంలో బుద్దా వెంకన్న పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన వ్యూహాత్మక చర్చల్లో భాగస్వామ్యమయ్యారు. వార్డుల వారీగా ఎన్నికల కార్యాచరణ, కూటమి నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అభ్యర్థుల విజయానికి కృషి చేయాల్సిన అంశాలపై సమావేశంలో చర్చించారు.

**కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ...** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టాభి పాల్గొన్నారు. అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన ప్రచార వ్యూహం, కూటమి శ్రేణుల సమన్వయం, ఎన్నికల్లో సమష్టిగా ముందుకు సాగాల్సిన అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే ప్రధాన లక్ష్యంగా నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. టికెట్లు ఆశించిన నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగడం ద్వారా కూటమి ఐక్యతను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. విజయవాడలో మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణతో పాటు అన్ని వార్డుల్లోనూ కూటమి అభ్యర్థుల విజయానికి విస్తృత ప్రచారం నిర్వహించడంపై నేతలు దృష్టి సారించారు.

# అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాల ముగింపు కార్నివాల్

●గత ఏడాది కంటే మరింత ఘనంగా నిర్వహణ... 2,000 మంది కళాకారులతో కనువిందు చేయనున్న ప్రదర్శనలు

●కార్నివాల్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు



విజయవాడ (చైతన్యరథం): కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలు, కృష్ణానది తీరాన విజయవాడ ఉత్సవ్-2.0 వేడుకలు నగరంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయని నిర్వాహకులు తెలిపారు. ఈ రెండు ఉత్సవాలు రేపు ముగింపు ఘట్టానికి చేరుకోనున్న నేపథ్యంలో, వేడుకలకు మరింత వైభవాన్ని తీసుకొచ్చేలా భారీ స్థాయిలో కార్నివాల్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొమ్మారెడ్డి పట్టాభిరాం, తేజస్విని మాట్లాడుతూ కార్నివాల్ ఏర్పాట్లు, ప్రత్యేక ఆకర్షణలు, కళా ప్రదర్శనల వివరాలను వెల్లడించారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మాట్లాడుతూ...** విజయవాడలో జరుగుతున్న దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ వేడుకలు రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారని తెలిపారు. ఉత్సవాల ముగింపును చిరస్మరణీయంగా నిలిపేందుకు గత ఏడాది కంటే భిన్నంగా, మరింత గొప్పగా కార్నివాల్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దసరా సమయంలో వివిధ వేషధారణలు, సంప్రదాయ కళారూపాలు, ప్రత్యేక ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకునే కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్నివాల్‌కు రూపకల్పన చేసినట్లు వివరించారు.

**కల్చరల్ కార్పొరేషన్ ఛైర్మన్ తేజస్విని మాట్లాడుతూ...**

విజయవాడ అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది శ్రీ కనకదుర్గమ్మవారని పేర్కొన్నారు. అమ్మవారి దసరా ఉత్సవాల వైభవాన్ని, విజయవాడ సాంస్కృతిక ప్రాధాన్యతను దేశవ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్లడంలో విజయవాడ ఉత్సవ్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. మన సంప్రదాయంలో భాగంగా తరతరాలుగా కొనసాగుతున్న అనేక కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలకు విజయవాడ ఉత్సవ్ వేదిక కల్పించిందని చెప్పారు. ఈ ఉత్సవాల ముగింపు వేడుకలను మరింత అద్భుతంగా నిర్వహించాలనే ఆలోచనతో ఈసారి ప్రత్యేకంగా కార్నివాల్‌ను రూపొందించినట్లు వెల్లడించారు.

# గుంటూరు కార్పొరేషన్‌ను భారీ మెజార్టీతో కైవసం చేసుకుంటాం : ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజల మన్ననలు పొందుతోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో 'చెప్పాం.. చేస్తున్నాం' పోస్టర్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎన్డీయే కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నిమ్మల శేషయ్య, పార్టీ పరిశీలకుడు చిరుమామిళ్ల మధుబాబు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఉద్యోగ కల్పన, రైతులు, మహిళలు, పిల్లలు, యువత సహా అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు.

# విజయవాడ అభివృద్ధి కూటమితోనే సాధ్యం

●నగరాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : మాజీ ఎమ్మెల్యే రత్నకుమారి



విజయవాడ (చైతన్యరథం): నగర సమగ్ర అభివృద్ధి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమితోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే రత్నకుమారి అన్నారు. నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగాలంటే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం నగరాభివృద్ధికి ప్రజలందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. సోమవారం ఉదయం గురునానక్ రోడ్ లోని ప్రైడ్ మాధవ హోటల్ నందు 15వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి జాస్తి సాంబశివరావు, మేయర్ అభ్యర్థి వంగవీటి రాధకృష్ణలకు మద్దతు కోరుతూ పలు కాలనీల పెద్దలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రత్న కుమారి, టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ... విజయవాడ అభివృద్ధి కోసం మేయర్ గా వంగవీటి రాధాను, ప్రస్తుతం ఉన్న 15వ డివిజన్ నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జాస్తి సాంబశివరావు మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. జాస్తి సాంబశివరావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని, తన పనితీరు, ప్రజలతో ఉన్న అనుబంధం, ప్రజాభిమానం కారణంగా ఆయన అనేకసార్లు కార్పొరేటర్‌గా విజయం సాధించారని రత్నకుమారి పేర్కొన్నారు.

**ప్రజల మద్దతుతో వంగవీటి రాధాకృష్ణకు భారీ విజయం ఖాయం: గద్దె క్రాంతి కుమార్**

వంగవీటి రాధాకృష్ణకు ప్రజల్లో ఉన్న ఆదరణ, నిన్న నిర్వహించిన నామినేషన్ ర్యాలీకి లభించిన స్పందన చూస్తే ఆయన భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారనే విషయం స్పష్టమవుతోందన్నారు. దాదాపు లక్షకు పైగా మెజారిటీ సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలంతా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి వంగవీటి రాధాకృష్ణను గెలిపించుకుంటామని చెబుతున్నారని తెలిపారు. 15వ డివిజన్‌లో జాస్తి సాంబశివరావు ప్రతి ఇంటి మనిషిలా, అందరికీ అప్పుడిగా ఉంటూ ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారని క్రాంతి కుమార్ అన్నారు. ఆయన గతంలో కార్పొరేటర్‌గా చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణకు నిదర్శనమని పేర్కొన్నారు.

**కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలి: జాస్తి సాంబశివరావు**

15వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని తెలిపారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందని, అప్పటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# కోవెలమూడి లక్ష్మీ అపర్ణ గెలుపుకు కృషిచేస్తాం

●కూటమి అభ్యర్థి అఖండ మెజారిటీతో గెలవటం ఖాయం



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ గెలుపుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు గుంటూరు నగర మేయర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కోవెలమూడి లక్ష్మీ అపర్ణని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షైక్ అబ్దుల్ ఘని, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, జిల్లా అంగన్వాడీ డ్వాక్రా సాధికార ప్రధాన కార్యదర్శి లాం నవమి శు భాకాంక్షలు తెలుపుతూ అఖండ మెజారిటీతో లక్ష్మీ అపర్ణ విజయం సాధించాలని గుంటూరు మహానగర సమగ్ర అభివృద్ధికి ప్రజలు పట్టం కడతారని ఆకాంక్షించారు.

# కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం : మన్నవ

గుంటూరు (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఈదర శ్రీనివాస్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. గుంటూరు మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు 76 మంది కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించి నగర అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వారి విజయానికి తన వంతు కృషి చేస్తానని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

# చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం

తిరుమల (చైతన్యరథం): శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై నర్తన కృష్ణుడి అలంకారంలో మలయప్ప స్వామి భక్తులను అనుగ్రహించారు. వేణుగాన లీలలను స్ఫురింపజేసే శ్రీకృష్ణుడి నర్తన రూపం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. చంద్రుని శీతల కాంతులు, శ్రీకృష్ణుడి లీలామాధుర్యం, శ్రీవారి దివ్య తేజస్సు మేళవించిన ఈ వాహనసేవ తిరుమలలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేసింది. రాత్రి 7 గంటలకు ప్రారంభమైన ఈ వాహనసేవ 9.22 గంటలకు ముగిసింది. టీటీడీ జీయర్‌స్వాములు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, సీవీఎస్వో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో సూర్యమండల మధ్యవర్తిగా వెలుగొందుతున్న స్వామివారిని దర్శించుకుని భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. మధ్యాహ్నం రంగనాయకుల మండపంలో స్వామివారికి ఆస్థానం వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవను సాధారణంగా రెండు గంటల పాటు నిర్వహిస్తారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు మాడవీ?ధుల్లో వాహనాలను ఊరేగిస్తారు. అయితే గ్యాలరీల్లోకి చేరే భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా టీటీడీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. గ్యాలరీల్లోని ప్రతి భక్తుడూ సంతృప్తిగా స్వామిని దర్శించేలా నెమ్మదిగా వాహనసేవను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం సూర్యప్రభవాహనం 40 నిమిషాలు, రాత్రి చంద్రప్రభవాహనం 22 నిమిషాల పాటు అదనంగా ఊరేగించారు. కాగా సోమవారం ఉదయం 7గంటలకు స్వర్ణరథంలో మలయప్ప స్వామిని ఊరేగించారు. రాత్రి అశ్వవాహనంపై కల్కి రూపంలో స్వామివారు అనుగ్రహిస్తారు. దీంతో నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ముగుస్తాయి. మంగళవారం ఉదయం చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.



# తంబళ్లపల్లె అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ వెల్లడి

తంబళ్లపల్లె (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి నిరూపిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తోందని తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగుతోందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పార్కులు, పచ్చదనం, పట్టణ మౌలిక సదుపాయాలు, తాగునీటి సరఫరా, తాగునీటి శుద్ధి కేంద్రాలు, వీధి దీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు.

# కూటమికి ఘన విజయాలు ఖాయం

## పుంగనూరులో శాప్ చైర్మన్ రవినాయుడు



పుంగనూరు (చైతన్యరథం): మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ విజయం సైకిల్‌యాత్ర చేస్తూ పుంగనూరులో అవమానానికి గురైన టీడీపీ కార్యకర్తలకు అంకితమని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబును గత ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసి, రాజమండ్రి జైలులో పెట్టడం బాధాకరమన్నారు. 2023 అక్టోబరు 2వ తేదీ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా శ్రీకాకుళం జిల్లా వారువా గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు రామకృష్ణ, రామసూరి, ఆదినారాయణ, సుందర్‌రావు, రమేశ్ తమ సైకిళ్లకు టీడీపీ జెండాలు కట్టుకుని శ్రీకాకుళం నుంచి కుప్పానికి సైకిల్‌యాత్ర చేస్తూ పుంగనూరు మండలం సుగాలిమిట్టకు 20వ తేదీన వచ్చారన్నారు. ఆ సమయంలో పుంగనూరు నియోజకవర్గంలో పసుపు జెండాలు కనిపించరాదని వైసీపీ నాయకుడు చెంగళాపురం సూరి వారిపై దౌర్జన్యం చేసి బట్టలు విప్పించి, జెండాలు పీకి తొక్కి బండబూతులు తిట్టారన్నారు. అవమానంతో వెళ్లిన వారిని కూటమి ప్రభుత్వం రాగానే నాటి టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పిలిపించి అవమానం జరిగిన చోటే వారిని సత్కరించినట్టు గుర్తు చేశారు. పుంగనూరులో అవమానం పొందిన శ్రీకాకుళం టీడీపీ కార్యకర్తలకే మున్సిపాలిటీ విజయం అంకితమని, ఇక జరిగే ప్రతి ఎన్నికల్లో టీడీపీ ఇన్‌చార్జి మధుసూదన్‌నాయుడు ఆధ్వర్యంలో ఘన విజయాలు సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి మధుసూదన్‌నాయుడు పాల్గొన్నారు.

# రాయచోటి కూటమికి ఏకగ్రీవం

## మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో శ్రేణుల సంబరాలు

రాయచోటి (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పుంగనూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జి చల్లా బాబు హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన అభ్యర్థులకు మిఠాయిలను తినిపించి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ నాయకులు చేసిన దౌర్జన్యాలు, ఆరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతున్నారని మంత్రి మండిపల్లి పేర్కొన్నారు. వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి కూడా ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీకి రాజకీయంగా ఎదురుదెబ్బలు తప్పవని స్పష్టం చేశారు.



# సుగవాసి విజయదశమి శుభాకాంక్షలు



రాయచోటి (చైతన్యరథం): విజయానికి ప్రతీకగా, చెడుపై మంచి సాధించిన గెలుపునకు నిదర్శనంగా నిలిచే పవిత్రమైన విజయదశమి పర్వదినం సందర్భంగా సుగవాసి ప్రసాద్‌బాబు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, కూటమి శ్రేణులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విజయం, అభివృద్ధి, ఆనందం నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తుంచారు. ఈ విజయదశమి మనందరిలో నూతనోత్సాహాన్ని నింపి, ప్రజాసేవ పట్ల మరింత బాధ్యతను, సమాజ అభ్యున్నతి పట్ల మరింత అంకితభావాన్ని కలిగించాలని కోరుకుంటున్నానన్నారు.



# 'చెప్పాం... చేస్తున్నాం' పోస్టర్ ఆవిష్కరణ

## పాల్గొన్న రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర సమాచారంతో కూడిన "చెప్పాం... చేస్తున్నాం" ప్రత్యేక పోస్టర్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమిపై ఉంచిన అపార నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ అందుతున్నాయని చమర్తి జగన్ మోహన్ రాజు వివరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం 2.0 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. వీటికి తోడు పేదలకు గృహ నిర్మాణాలు, తాగునీరు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, గ్రామీణ-పట్టణ రహదారుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక వసతుల కల్పనలోనూ నియోజకవర్గంలో గణనీయమైన ప్రగతి సాధించామని వెల్లడించారు. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలే కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని చెబుతూ, పార్టీ శ్రేణులు, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి "చెప్పాం... చేస్తున్నాం" పోస్టర్‌ను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి ఇలాగే నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రజల ఆశీస్సులు కూటమికి ఎల్లప్పుడూ ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను దృష్టిలో ఉంచుకుని రాబోయే స్థానిక సంస్థలతో పాటు ఏ ఎన్నికల్లోనైనా కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# స్థానిక ఎన్నికల్లో వడ్డెర వర్గానికి అవకాశం



## మంత్రి సవిత హామీ

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండలానికి చెందిన వడ్డెర సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు మంత్రి సవితను కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ వడ్డెర సామాజిక వర్గానికి ఇప్పటికే తగిన ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పదవితో పాటు గోరంట్లలో సింగిల్ విండో అధ్యక్ష పదవిని కూడా వడ్డెర సామాజిక వర్గానికి కల్పించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వడ్డెర సామాజిక వర్గానికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు కూటమి నాయకులు, కార్యకర్తలు వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, ముక్తాపురం గ్రామానికి సంబంధించిన ముఖ్య నాయకులు గుజ్జల సురేష్, వినోద్ కుమార్, చిన్న నారాయణ, మధుసూదన్, భాస్కర్ లతో పాటు 25మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు.. సుధాకర్ ఆ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారందరికీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎంపీ శబరి ఆందోళన

నంద్యాల (చైతన్యరథం): మున్సిపల్ ఆఫీసు వద్ద ఎంపీ బైరెడ్డి శబరి ఆందోళనకు దిగారు. గొడవలు చేసేందుకు వచ్చిన వైసీపీ నాయకులను బయటకు పంపించాలంటూ గేటు వద్ద బైఠాయించి మరీ ఎంపీ నిరసన తెలిపారు.

## శిల్పా హల్‌చల్

ఆత్మకూరు (చైతన్యరథం): మున్సిపల్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి హల్‌చల్ చేశారు. వైసీపీ చైర్మన్ అభ్యర్థికి చెందిన క్యాస్ట్ సర్టిఫికెట్‌ను చించివేశారంటూ ఆందోళనకు దిగారు. తన అనుచరులతో కలిసి మున్సిపల్ ఆఫీసు వద్ద శిల్పా చక్రపాణి వీరంగం సృష్టించారు. వెంటనే రంగంలోకి దిగిన డీఎస్పీ రామాంజి నాయక్.. వైసీపీ నేతలకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. 'మీవాళ్లు రండి నేను మాట్లాడిస్తాను' అని డీఎస్పీ చెప్పినా వినకుండా వైసీపీ నేతలు రెచ్చిపోయారు. దీంతో శాంతిభద్రతలకు విఘాతం వస్తుందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమస్యను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి మాజీ ఎమ్మెల్యే తీసుకెళ్లగా.. సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.



# పల్లె నుంచి పట్టణం వరకు ప్రగతి చూపడమే లక్ష్యం

## హామీలన్నీ నెరవేరుస్తున్నామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడించారు. నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆమె 'చెప్పాం.. చేస్తున్నాం' అనే ప్రగతి నివేదిక కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణం కింద 1,707 ఇళ్ళు, 4,334 మందికి ఇంటి స్థలాలు, 2,475 తాగునీటి కనెక్షన్లు, 13,261 విద్యుత్ కనెక్షన్లతో పాటు 7,260 మందికి నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. మౌలిక వసతుల పరంగా నియోజకవర్గంలో 149 కి.మీ. ఇంటి ముందు రోడ్లు, 46 కి.మీ. ప్రధాన రహదారులు, 12 కి.మీ. డ్రైనేజీ పనులతో పాటు కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో రాప్తాడు నియోజకవర్గం అగ్రగామిగా ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ. 624.68 కోట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 147.75 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ. 136.98 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశామని సునీత తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో 4.60 లక్షల అన్న క్యాంటీన్ భోజనాలు, దీపం 2.0 కింద 97,123 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగిందని, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా సాగుతోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చామో, ఆ హామీలను నూటికి నూరు శాతం తప్పకుండా అమలు చేసి చూపిస్తున్నామని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, మహిళా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వంటి 34 ప్రత్యేక విభాగాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి సదస్సులు నిర్వహించాలన్నారు. ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి స్థానిక సంస్థల ఓటర్ల మద్దతు కోరుతూ ఒక వీడియో రికార్డ్ చేయాలన్నారు. ఐటీ టీమ్ ఆధ్వర్యంలో 'మై టీడీపీ' యాప్ ద్వారా ఈనెల 27 వరకు జరిగే ఇంటింటి ప్రచారాన్ని, ప్రజల స్పందనను, లబ్ధిదారుల టెస్టిమోనియల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ప్రచారాన్ని పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే తెలిపారు..

## ఆది దంపతులకు మంత్రి బీసీ పట్టు వస్త్రాల సమర్పణ

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించారు మంత్రి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ ఈఓ. ఎం.శ్రీనివాసరావు, దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా చూడాలని స్వామివారిని ప్రార్థించానని చెప్పారు.



# అనంతలో మోగిన స్థానిక భేరి

## పాల్గొన్న మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుబాటి, ఎంపీ అంబిక, అజేష్

అనంతపురం (చైతన్యరథం): నగరంలోని 48వ డివిజన్ నుంచి మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రచారాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ పాల్గొన్నారు. రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికీ తిరిగి మేయర్ అభ్యర్థి అజేష్ , 48వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సంగీతని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ఎన్నికల విషయంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంతో చేసిన అరాచకాలు మర్చిపోయి జగన్ మాట్లాడడం నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్న విధంగా ఆయన తీరు ఉందని విమర్శించారు. ఆయనే రెచ్చగొడుతాడు, కవ్వింపులు చేస్తాడు, మళ్లీ ఆయనే ఫిర్యాదు చేస్తారని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే జగన్ గొడవలు రేపుతున్నారన్నారు. రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌లను జగనే తెచ్చారన్నారు. వ్యవస్థలను అవమానిస్తూ జగన్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. మళ్లీ ఫ్యాక్షన్ కక్షలను రెచ్చగొట్టాలని చూస్తున్నారన్నారు. జగన్ రెడ్డి క్షమాపణ చెప్పకపోతే అథోగతి తప్పదన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ హామీకి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం, అలాగే స్థానికంగా ఒకే ప్రభుత్వం ఉండాలన్నారు. ట్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండున్నరేళ్లలో 1300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. 300 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగిందన్నారు. 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తి చేశామన్నారు. రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, ఉద్యోగాలు వచ్చాయని, పుట్టపర్తికి యుద్ధ విమానాల పరిశ్రమ తరలివచ్చిందని గుర్తు చేశారు. హంద్రీనీవా నీరు కుప్పం, మడకశిర వరకు తీసుకెళ్లామని ఎమ్మెల్యే వెల్లడించారు. కూటమి అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రగతి కనిపిస్తుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఒక సామాన్య మధ్యతరగతికి చెందిన బీసీ వ్యక్తికి అవకాశం ఇచ్చారని మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం యువత జీవితాలను నాశనం చేసిందన్నారు. యువతను గంజాయి, దందాల వైపు నడిపించారన్నారు. విధ్వంసాలు చేసినందుకే 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. కేంద్ర సహకారంతోనే గతంలో 300 కోట్ల బ్రిడ్జి నిర్మాణం సాధ్యమయిందన్నారు. అనంతపురం నగరాన్ని క్లీన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొస్తామని అజేష్ హామీ ఇచ్చారు.

# ఖతార్ ఆంధ్ర కళావేదికకు అరుదైన గుర్తింపు






**తిరుమల సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో వర్షంలోనూ అద్భుత నృత్య ప్రదర్శనలు**

**టీటీడీ 'బెస్ట్ పెర్ఫార్మెన్స్' అవార్డ్ ప్రకటన**

**స్వామివారి సన్నిధిలో తెలుగు సంస్కృతి వైభవం చాటిన ఖతార్ చిన్నారులు**

**మధురజ్ఞాపకమన్న గొట్టిపాటి రమణయ్య**

**తిరుపతి:** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఖతార్ ఆంధ్ర కళావేదిక (ఏకేవీ) చిన్నారులు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో భక్తులను మంత్ర ముగ్ధులను చేశారు. వరుసగా రెండురోజులు వాహన సేవల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన ఖతార్ బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం 'బెస్ట్ పెర్ఫార్మెన్స్ టీమ్' అవార్డును ప్రకటించి ఘనంగా సత్కరించింది. టీటీడీ అధికారులు మెమెంటో అందజేసి శాలువా కప్పి బృంద సభ్యులను అభినందించడం ఖతార్ ఆంధ్ర కళావేదిక కుటుంబానికి మరపురాని ఘట్టంగా నిలిచింది. ఖతార్ నుంచి 39 మంది సభ్యులతో 17 మంది చిన్నారి కళాకారులు, వారి తల్లిదండ్రుల భాగ స్వామ్యంతో ఈ ఆధ్యాత్మిక, సాంస్కృతిక యాత్ర సాగింది. అక్టోబరు 16న దోహా నుంచి బయలుదేరిన బృందం బెంగళూరు మీదుగా తిరుమలకు చేరుకుంది.

**వర్షంలోనూ చిన్నారుల నృత్య ప్రతిభ**

స్వామివారి సూర్యప్రభ వాహన సేవ సందర్భంగా అక్టోబరు 17న మాడ వీధుల్లో జరిగిన నృత్య ప్రదర్శన ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వర్షం కురుస్తున్నా చిన్నారులు తమ ప్రదర్శనకు అంతరాయం కలగకుండా అంకిత భావంతో నృత్యం చేశారు. వారి భక్తిభావం చూసి భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వారి అద్భుత ప్రదర్శన, క్రమశిక్షణ చూసి తల్లిదండ్రులు ఆనంద భాష్పాలతో ఉప్పొంగి పోయారు. అక్టోబరు 18న హనుమంత వాహన సేవలోనూ చిన్నారులు మరోసారి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు. రెండురోజుల ప్రదర్శనకు గుర్తింపుగా ఉత్తమ ప్రదర్శన బృందంగా టీటీడీ ఎంపిక చేసింది.

**నెలరోజుల కఠోర సాధనకు గుర్తింపు**

ఈ విజయానికి వెనుక చిన్నారుల నెలరోజుల కఠోర సాధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం, నృత్య గురువు మార్గదర్శకత్వం ఉన్నాయని ఆంధ్ర కళావేదిక అధ్యక్షుడు, ఎన్నారై టీడీపీ ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణయ్య తెలిపారు. ఖతార్‌లో పాఠశాల సమయం ముగిసిన తర్వాత కూడా చిన్నారులు ప్రతి రోజూ నృత్య సాధనకు హాజరవుతూ నెలరోజుల పాటు ఎంతో కష్టపడి ఈ ప్రదర్శనలకు సిద్ధమయ్యారని వివరించారు. ఈ అవార్డును మేము స్వామివారు




మాకు ప్రసాదించిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని భావోద్వేగంతో తెలిపారు.

**కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బృందం**

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నృత్య గురువు, కొరియోగ్రాఫర్ సుచిత్ర మేడమ్, ఆంధ్ర కళావేదిక సాంస్కృతిక కార్యదర్శి శిరీష, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేశ్వర విశేష కృషి చేశారు. చిన్నారులకు శిక్షణ ఇవ్వడం నుంచి తిరుమలలో ప్రదర్శనల నిర్వహణ వరకు సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమా న్ని విజయవంతం చేశారు. ఖతార్ బృందానికి టీటీడీ అధికారులు అందించిన వసతి, భోజనం, స్థానిక రవాణా, దర్శన ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలు ఎంతో ప్రశంసనీయమని రమణయ్య పేర్కొ న్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో నృత్యం చేసే అవకాశం కల్పించిన టీటీడీకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. టీటీడీ నుంచి ఉత్తమ ప్రదర్శన బృందంగా గుర్తింపు పొందడం మా అందరి జీవితాల్లో మధుర జ్ఞాపకమని ఆనందం వ్యక్తం చేశారు.

# 'వెటా' ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు



**అమెరికా:** సాన్ రామన్‌లోని విండి మియ్యార్ రాంచ్ మిడిల్ స్కూల్‌లో వెటా (ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ తెలుగు అసోసియేషన్) ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వెటా ఫౌండర్/చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ప్రవాస తెలుగు మహిళలు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్రం నుంచి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. విదేశీ గడ్డపై తెలుగు సంస్కృతిని సజీవంగా ఉంచుతూ భావితరాలకు అందించేలా ప్రవాసులు ఇలాంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. రంగురంగుల పూల బతుకమ్మలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.



### హారిస్‌బర్గ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో

# బతుకమ్మ, దసరా సంబరాలు

**హారిస్‌బర్గ్:** హారిస్‌బర్గ్ తెలుగు అసోసియేషన్ (హెటీఏ) ఆధ్వర్యంలో బతుకమ్మ, విజయ దశమి సంబరాలను ఆదివారం సాయంత్రం హారిస్‌బర్గ్‌లో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హారిస్‌బర్గ్, హెర్షే, మెకానిక్స్‌బర్గ్, క్యాంప్ హిల్, లాంకాస్టర్, సెంట్రల్ పెన్సిల్వేనియా ఏరియా నుంచి 350కి పైగా తెలుగు కుటుంబాల నుంచి పాల్గొన్నారు. సాయంత్రం తెలుగు మహిళలు రంగురంగుల బతుకమ్మలతో సందడి చేశారు. పట్టు చీరలు ధరించి బతుకమ్మల చుట్టూ వృత్తాలుగా నృత్యం చేస్తూ సాంప్రదాయ బతుకమ్మ జానపద పాటలు పాడారు. హెచ్‌టీఏ అధ్యక్షుడు మునికుమార్ గిల్ల, ప్రధాన కార్యదర్శి సంతోష్ మిట్టపల్లి, బోర్డు సభ్యులు, సంఘ పెద్దలు దీపాలు వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. బతుకమ్మ అలంకార పోటీ, బతుకమ్మ ఆట, బాలల సాంస్కృతిక ప్రదర్శనలు, శాస్త్రీయ జానపద నృత్యాలు, దాండియా-దసరా ఉత్సవాలు జరిగాయి. ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ సాంప్రదాయ వస్త్రధారణకు బహుమతులు అందజేశారు. ఘనమైన తెలుగు పండుగ విందు, ఫొటో సెషన్లతో వేడుకలు ముగిశాయి.

### ఘనంగా రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని

# మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి వార్షికోత్సవం

**అమరావతి:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్న రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి 8వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అలాగే దుర్గాష్టమి వేడుకలను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆస్పత్రిలో సరికొత్త లాపరోస్కోపిక్ పరికరాలు అధికారికంగా ప్రారంభించారు. ఈ కొత్త అత్యాధునిక పరికరాల ద్వారా శస్త్రచికిత్సల్లో మరింత కచ్చితత్వం సాధించవచ్చని, తద్వారా సమాజానికి మరింత విస్తృతమైన వైద్యసేవలను అందించేందుకు వీలు కలుగుతుందని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా కారుణ్య వైద్యసేవలతో ఎంతోమంది రోగుల ప్రాణాలను కాపాడుతున్న ఈ ఆసుపత్రి ఈ నూతన మైలురాయితో వైద్యరంగంలో మరో అడుగు ముందుకువేసింది. సంజీవని 2 లక్షలకు పైగా కుటుంబాలకు నాణ్యమైన ఆరోగ్యసేవలను అందించడం ద్వారా వారి జీవితాలను మార్చి వేసింది. ఒక కలగా మొదలైన ఈ ప్రయాణం నేడు గ్రామీణ ప్రజలకు ఆరోగ్యాన్ని, ఆశను కల్పించే ఒక ఆశ్రయంగా మారింది. ఈ సందర్భంగా ఆసుపత్రికి నిరంతరం అండగా నిలుస్తున్న దాతలు, మద్దతుదారులు, సిలికానాంధ్ర కుటుంబసభ్యులకు యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. మరింత మంది రోగులకు సేవలు అందించేలా దాతలు ముందుకు రావాలని, విరాళాల ద్వారా ఆసుపత్రి సేవా కార్యక్రమాలను బలపరచాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం sanjivani. silicon andhra.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.




# బోస్టన్‌లో పాల్గొన్న తెలుగు కుటుంబాలు



**అమెరికా:** బోస్టన్ నగరంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను మాన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఎంఏటీఏ) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తక్కళ్లపల్లి అరవింద్, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, రమేష్ గెంటియాల, శంతన్ తాళ్లపల్లి తదితరుల సమన్వయంతో అద్భుతంగా జరిగింది. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్, ఇండియన్ అమెరికన్స్ ఇన్ బర్లింగ్టన్ సంస్థలు సహకారం అందించాయి. సుమారు 1200 మందికి పైగా తెలుగు వారు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. రాధ పెటారో, హారిక కృష్ణ యాంకరింగ్ చేశారు.

# మాఫియా ముఠాలను వదిలేది లేదు



- టైగర్ ష్రాఫ్‌పై కాల్పులను తీవ్రంగా ఖండించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్
- నిందితుల గుర్తింపు, ముగ్గురు అరెస్ట్
- తమ పనేనని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన

బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై జరిగిన కాల్పుల ఘటనను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యులైన గ్యాంగ్, వ్యక్తులు ఎవరైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, దర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు ఇప్పటికే నిందితులను పోలీసులు గుర్తించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని సీఎం వెల్లడించారు. ఇలాంటి బెదిరింపులతో కార్యకలాపాలు సాగించాలని ఎవరైనా ప్రయత్నిస్తే, వారిని ఎలా కట్టడి చేయాలో ముంబై పోలీసులకు బాగా తెలుసని సీఎం అన్నారు. తెర వెనుక ఉండి ఆదేశాలిస్తున్న సూత్రధారులను కూడా పట్టుకుంటామని తెలిపారు. లారెన్స్ బిష్ణోయ్‌ను కస్టడీలోకి తీసుకునే ప్రయత్నాలపై స్పందిస్తూ.. ఇప్పటికే కేంద్రానికి అభ్యర్థన పంపించామని, చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతోందని ఫడ్నవీస్ చెప్పారు. సూత్రధారులు ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వారిని పట్టుకుంటామని పేర్కొన్నారు. ఇదే సమయంలో నటీనటుల భద్రతపై స్పందించిన సీఎం ఫడ్నవీస్.. కాల్పుల ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను విశ్లేషిస్తామన్నారు. నటీనటుల భద్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాన్ని పరిశీలిస్తామని సీఎం చెప్పారు.

**నిందితుల గుర్తింపు, ముగ్గురు అరెస్ట్**

టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటనలో నిందితుల ఫొటో బయటకొచ్చింది. తెల్లని దుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు నిందితులుగా గుర్తించారు. జుహు పోలీసుస్టేషన్ పరిధిలో టైగర్ ష్రాఫ్‌పై ఆదివారం హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి నుంచి ష్రాఫ్ సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి నిందితులను గుర్తించారు. మరోవైపు నిందితులు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు అంధేరీ రైల్వే స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనం ముంబైకి చెందినదని తెలుస్తోంది.

ష్రాఫ్‌పై కాల్పులు జరిపిన నిందితులను రాజస్థాన్‌లోని కోటాలో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు షూటర్లు రైలులో ప్రయాణిస్తుండగా కోటా రైల్వే స్టేషన్లో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులలో ఇద్దరు హర్యానాకు చెందినవారు కాగా, ఒకరు బీహార్‌కు చెందిన యువకుడిగా పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కాల్పుల అనంతరం నిందితులు అంధేరి వెస్ట్ రైల్వే స్టేషన్ దగ్గర తమ మోటార్ సైకిల్ ను వదిలేసి, బోరివాలి వైపు వెళ్లే ట్రైన్ ఎక్కారు. ఆ తర్వాత మహారాష్ట్ర సరిహద్దు దాటి పొరుగున ఉన్న గుజరాత్లోకి ప్రవేశించినట్లు పోలీసులు వెల్లడించారు.

**మా పనే: బిష్ణోయ్ గ్యాంగ్**

అయితే ష్రాఫ్‌పై దాడి తమ పనేనని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది. సల్మాన్ ఖాన్‌తో పని చేసిన ఏ ఒక్కరినీ విడిచిపెట్టబోమని బిష్ణోయ్ ముఠాకి చెందిన అనిల్ పండిట్ హెచ్చరించాడు. సల్మాన్ ఖాన్‌తో పని చేయొద్దని చాలాకాలంగా తాము టైగర్ ష్రాఫ్‌కు చెబుతున్నామని, కానీ ఆ యువ నటుడు చెవికెక్కించుకోవడం లేదని అనిల్ తెలిపాడు. హరియాణాకు చెందిన అనిల్ పండిట్ నేర చరిత్ర పెద్దదే. చాలా కాల్పుల కేసులు అతడిపై ఉన్నాయి. ఒక్క భారత్‌లోనే కాకుండా కెనెడా, థాయ్‌ల్యాండ్, దుబాయ్ దేశాల్లో అనిల్‌పై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. హరియాణాలో వెలుగు చూసిన అనేక కాల్పుల ఘటనలతో అతడికి లింకులున్నాయి. బిష్ణోయ్ గ్యాంగ్‌లో చేరిన అనిల్ పండిట్.. అమెరికా నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నాడని సమాచారం. అక్కడ షూటర్లతో ఒక నెట్‌వర్క్‌నే ఏర్పాటు చేశాడని తెలుస్తోంది. వీరి దగ్గర ఆధునిక ఆయుధాలున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# మణిపూర్‌లో మళ్లీ హింస: నలుగురు మృతి



మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. గత 24 గంటల్లో రాష్ట్రంలోని రెండు చోట్ల హింస చెలరేగింది. ఈ ఘటనల్లో నలుగురు చనిపోయారు. ఒక హింసాత్మక ఘటన ఆదివారం రాత్రి జరగగా.. మరో ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. మైతీలు, పంగల్ ముస్లింలు నివసించే చోట ఆదివారం రాత్రి ఓ సంగీత కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలో కొంతమంది దుండగులు రాళ్లు రువ్వారు. అంతేకాకుండా కాల్పులు కూడా జరిపారు. ఈ కాల్పుల్లో పలువురు గాయపడగా.. ఓ యువకుడు చనిపోయాడు.

రెండో ఘటనలో సోమవారం ఉదయం ఈస్ట్ ఇంఫాల్ జిల్లాలోని ఖమేన్‌లోక్ సమీపంలోని కొండప్రాంతంలో వంటచెరుకు కోసం వెళ్లిన వారిపై ట్రైబల్ మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు. పలువురు గాయపడ్డారు. ఈ హింసాత్మక ఘటనలతో స్థానిక గ్రామస్థులు కోపోద్రిక్తులయ్యారు. హింసకు వ్యతిరేకంగా ఇంఫాల్‌లో సోమవారం భారీగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో నగరం మొత్తం స్తంభించిపోయింది. పలువురు స్థానికులు రెండు మృతదేహాలను ముఖ్యమంత్రి నివాసం బయట ఉంచి ఆందోళన నిర్వహించారు. తర్వాత పోలీసులు లాఠీఛార్జ్ చేసి నిరసనకారులను అక్కడి నుంచి పంపించారు. కాగా.. ట్రైబల్ మిలిటెంట్ల కాల్పుల్లో గాయపడి రాజ్ మెడిసిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి థోక్ చోమ్ లోకేషోర్ సింగ్ పరామర్శించారు.

# యూపీలో జర్నలిస్ట్ హత్య



ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్‌లో హిందీ వార్తాపత్రికకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ నసీమ్ అహ్మద్ (50) దారుణ హత్య కలకలం రేపింది. దీపావళి ప్రకటనకు సంబంధించిన వివాదం కారణంగా 'దైనిక్ జన్వానీ' అనే హిందీ జర్నలిస్ట్ అహ్మద్‌ను కొట్టి చంపేశారు. ఆదివారం జరోఠీ రోడ్‌లో ఫ్లోర్ మిల్లులో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం దీపావళి సందర్భంగా తన పత్రికకు ప్రకటన (అడ్వర్టైజ్మెంట్) కోరేందుకు అహ్మద్ అక్కడికి వెళ్లారు. తన సహచరులతో కలిసి ఒక పిండి మిల్లు యజమాని అశోక్ కుమార్ గుప్తాను సంప్రదించారు. అక్కడ ప్రకటన ఇవ్వడంపై ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆ వ్యాపారి నసీమను 'ఫేక్ జర్నలిస్ట్ అని దూషించడంతో పాటు, కొందరు వ్యక్తులు కలిసి ఆయనపై తీవ్రంగా భౌతిక దాడికి దిగారు. చాతి, శరీర భాగాలపై విచక్షణారహితంగా పిడి గుద్దులు కురిపించారు. దీంతో తీవ్రంగా గాయపడిన నసీమ్ ఆసుపత్రికి తరలించేలోపే మరణించారు. సుమారు ఏడు నుంచి ఎనిమిది మంది గుంపు దాడి చేసిందని ప్రత్యక్ష సాక్షి సలావుద్దీన్ తెలిపారు.

# రోడ్డును తలపించేలా హోర్డింగ్ డ్రైవర్ల పాలిట మృత్యుపాశం

రహదారి పక్కన రోడ్డును తలపించేలా ఏర్పాటు చేసిన హోర్డింగ్ వల్ల మరో నిండు ప్రాణం పోయింది. ఆ హోర్డింగ్‌ను అచ్చం నిజమైన రహదారిని తలపించేలా రూపొందించారు. చూడగానే నిజమైన రహదారి అనిపించేలా ఉంటుంది. అదీకాకుండా రోడ్డుపక్కనే ఏర్పాటు చేయటంతో నిజంగానే రహదారి అటు మలుపు తీసుకుందేమో అని డ్రైవర్లు భ్రమించేలా ఆ హోర్డింగ్ ప్రమాదకరంగా కనిపిస్తుంటుంది. ఢిల్లీ –డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ వేపై ఇటీవల రాత్రి సమయంలో ఓ ట్రక్కు వెళ్తుండగా.. చీకట్లో హోర్డింగ్ పైన ఉన్న రహదారి డిజైన్ నిజమైన రోడ్డులా కనిపించటంతో ఆ ట్రక్కు డ్రైవర్ అటువైపుగా వెళ్లామనుకొని హోర్డింగ్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదానంతర దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా ఆ హోర్డింగ్ వల్ల గత నెల రోజుల్లో ఐదు ప్రమాదాలు జరగ్గా.. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు.



# చిన్నారుల కాళ్లు కడిగిన యూపీ సీఎం



ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహానవమి సందర్భంగా సోమవారం గోరఖ్‌పూర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో కన్యాపూజ నిర్వహించారు. చిన్నారుల పాదాలను కడిగి, పూజలు చేసి, వారికి దుస్తులు, ప్రసాదం, దక్షిణ సమర్పించారు. బాలికలను శక్తి స్వరూపిణులుగా భావించి ఈ ఆచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు విజయ దశమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకోవాలని, అదే సమయంలో భద్రతను విస్మరించవద్దని యోగి ఆదిత్యనాథ్ సూచించారు. ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని యోగి ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్న తొమ్మిది రోజుల శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ పూజ నిర్వహించారు. నవరాత్రుల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం సంప్రదాయం.

గోరఖ్నాథ్ ఆలయంలో కన్యాపూజ నిర్వహించే పవిత్ర సంప్రదాయంలో పాల్గొనే అవకాశం లభించడం తన అదృష్టమని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. బాలికలకు పూజలు చేయడంతోపాటు సామూహిక విందు అయిన భండారాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సనాతన సంప్రదాయంలో మాతృశక్తికి అత్యున్నత స్థానం ఉందని ఆయన పేర్కొన్నారు. ఏడాదిలో రెండుసార్లు నిర్వహించే వసంత నవరాత్రులు, శరన్నవరాత్రుల సందర్భంగా భగవతీదేవిని ఆరాధించడంతోపాటు మాతృశక్తిపై భక్తిని చాటుకుంటారని వివరించారు.




# బంగ్లాదేశ్‌లో ఎయిర్ అంబులెన్స్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

**- భారతీయ మహిళా రోగి మృతి**

త్రిపుర రాజధాని అగర్తల నుంచి కోల్‌కతాకు వెళ్తున్న ఎయిర్ అంబులెన్స్‌ను సాంకేతిక లోపం కారణంగా విమాన సిబ్బంది బంగ్లాదేశ్‌లోని ఢాకాకు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అయితే ఎయిర్ అంబులెన్స్‌లో ఉన్న భారతీయ పేషెంట్ ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అనంతరం మృతి చెందారు. అంజనా భౌమిక్ అనే 56 ఏళ్ల మహిళ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను అగర్తల నుంచి కోల్‌కతా తీసుకువెళ్లాలని భావించిన వైద్యులు ఎయిర్ అంబులెన్స్‌లో బయలుదేరారు. ఈ ప్రయాణం మధ్యలో సాంకేతిక లోపం తలెత్తి విమాన తలుపు పాక్షికంగా తెరుచుకుంది. దీంతో ఎయిర్ అంబులెన్స్‌ను సిబ్బంది బంగ్లాదేశ్‌లో అత్యవసరంగా దించారు.

ల్యాండింగ్ అనంతరం అంజనా భౌమిక్‌ను బంగ్లాదేశ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ ఆమె అప్పటికే మృతి చెందారని వైద్యులు వెల్లడించారు. కాగా అంజన మృతి వెనుక గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆమె మరణించడానికి, అత్యవసర ల్యాండింగ్‌కు సంబంధముందా.. అనేది తెలియాల్సి ఉంది.

మరోవైపు ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు అనుమతి లేనప్పటికీ బంగ్లాదేశ్ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి భారతీయ విమానాన్ని అనుమతించారని బంగ్లా వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

# అమెరికాలో మార్పుల భయం..
# కొత్త కూటములపై నెతన్యాహు దృష్టి

**భారత్, లాటిన్ అమెరికాతో బంధాలు బలోపేతం చేసుకోవాలని అధికారులకు పిలుపు**

భవిష్యత్తులో ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేక వైఖరి కలిగిన వ్యక్తి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆందోళన వ్యక్తం చేసినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అమెరికా విధానాల్లో మార్పులు వచ్చినా ఇజ్రాయెల్ ప్రయోజనాలను కాపాడుకునేందుకు భారత్, లాటిన్ అమెరికా సహా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవిలో ఉన్న సమయంలో ఇజ్రాయెల్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని, రాబోయే రెండేళ్లలో అమెరికా సహకారంతో సాధ్యమైనంత ప్రయోజనం పొందాలని నెతన్యాహు పేర్కొన్నట్లు కథనాలు తెలిపాయి. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొత్త కూటములను ఏర్పాటు చేసుకోవాలని, అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ప్రాధాన్యతను పెంచే సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించినట్లు వెల్లడించాయి. ఈ వ్యాఖ్యలపై నెతన్యాహు ప్రధాన ప్రత్యర్థి గాడి ఐసెన్‌కోట్ విమర్శలు చేసినట్లు సమాచారం. ఇతర దేశాల పేర్లతో ప్రజలను భయపెట్టేందుకు నెతన్యాహు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించినట్లు కథనాలు పేర్కొన్నాయి.



# ఫ్రాన్స్ నిరసనల వెనుక అంతర్జాతీయ నెట్‌వర్క్?

***50 సంస్థల పాత్రపై ఫాక్స్ న్యూస్ డిజిటల్ పరిశోధనాత్మక నివేదిక.. ఇండియన్ అలయన్స్ పారిస్ ప్రస్తావన***



పారిస్: ఫ్రాన్స్‌లో విద్యారంగ సమస్యలు, పెరుగుతున్న జీవన వ్యయాలకు వ్యతిరేకంగా మొదలైన నిరసనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో, వాటి వెనుక అంతర్జాతీయ సంస్థల నెట్‌వర్క్ ఉందని ఫాక్స్ న్యూస్ డిజిటల్ తన పరిశోధనాత్మక నివేదికలో ఆరోపించింది. అక్టోబర్ 9న ప్రచురించిన నివేదికలో 50 సంస్థలను గుర్తించినట్లు పేర్కొంది.

వాటిలో 15 విద్యార్థులు, యువతకు సంబంధించిన సంస్థలు కాగా, మిగిలిన 35 కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, కమ్యూనిస్ట్, సోషలిస్ట్ సంస్థలు, పౌర హక్కుల సంఘాలు, ఇతర కార్యకర్తల బృందాలుగా వివరించింది. ఈ సంస్థల్లో కొన్ని విద్యార్థుల ఆందోళనలను విస్తృత రాజకీయ లక్ష్యాల కోసం వినియోగించుకుంటున్నాయని నివేదిక ఆరోపించింది.

**భారత్‌తోనూ సంబంధాలున్నాయన్న నివేదిక**

ఫ్రాన్స్‌తో పాటు అమెరికా, బ్రిటన్, గ్రీస్, బ్రెజిల్, భారత్ వంటి దేశాల్లోని సంస్థలు నిరసనలకు మద్దతు తెలపడం లేదా వాటిని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేయడంలో భాగస్వాములయ్యాయని ఫాక్స్ న్యూస్ పేర్కొంది. ఈ క్రమంలో ఫ్రాన్స్‌లోని విద్యార్థులు, పరిశోధకులు, నిపుణులతో కూడిన ఇండియన్ అలయన్స్ పారిస్ సంస్థను కూడా ప్రస్తావించింది. ఫ్రాన్స్, భారత్‌లోని యువత నిరసనలను పోలుస్తూ ఈ సంస్థ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిందని నివేదిక తెలిపింది. న్యూయార్క్‌కు చెందిన బ్రేక్‌త్రూ న్యూస్ మీడియా సంస్థ కూడా ఫ్రాన్స్ నిరసనలకు అంతర్జాతీయ ప్రచారం కల్పించిన వేదికల్లో ఒకటిగా పేర్కొంది. అయితే, ఈ ప్రస్తావనలు మాత్రమే ఆయా సంస్థలు హింసను నిర్వహించాయని నిరూపించవు.

**హింసను ఖండించిన మాక్రాన్.. 2,400 మందికి పైగా అరెస్టు**

ఫ్రాన్స్‌లో నిరసనలు కొన్ని ప్రాంతాల్లో పోలీసులతో ఘర్షణలు, దుకాణాల దోపిడీలు, ప్రభుత్వ భవనాలపై దాడులు, అగ్నిప్రమాదాలకు దారితీశాయి. అక్టోబర్ 17–18 వారాంతంలో జరిగిన ఘటనలకు సంబంధించి 2,400 మందికి పైగా అరెస్టయ్యారని, దాదాపు 1,000 మంది పోలీసులు, జెండార్మ్‌లు గాయపడ్డారని వార్తా నివేదికలు వెల్లడించాయి. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హింసను ఖండిస్తూ, న్యాయమైన డిమాండ్లతో నిరసన తెలిపేవారికి, విధ్వంసం, దోపిడీలకు పాల్పడేవారికి మధ్య తేడాను గుర్తించాలని పేర్కొన్నారు.

**తీవ్ర వామపక్ష నెట్‌వర్క్‌లపై అమెరికా అధికారి వ్యాఖ్యలు**

ఫ్రాన్స్‌లో జరిగిన ఘటనలపై అమెరికా రాజకీయ వర్గాల్లోనూ చర్చ సాగింది. సరిహద్దులు దాటి పనిచేస్తున్న తీవ్ర వామపక్ష నెట్‌వర్క్‌లు హింసను ప్రోత్సహిస్తున్నాయన్న ఆరోపణలు వినిపించాయి. అయితే, నిరసనల్లో పాల్గొన్న అన్ని సంస్థలు లేదా వ్యక్తులు హింసకు బాధ్యులని నిర్ధారించే ఆధారాలను అందించిన కథనంగా ఫాక్స్ న్యూస్ నివేదికను పరిగణించలేం. విద్యా సదుపాయాలు, జీవన వ్యయం వంటి ప్రజా సమస్యలపై వచ్చిన నిరసనలు, వాటిలో చోటుచేసుకున్న హింస, అంతర్జాతీయ సంస్థల పాత్రపై వచ్చిన ఆరోపణలను వేర్వేరుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# ట్రంప్ బెదిరింపులకు ఇరాన్ తలొగ్గదు..

ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు రహస్య చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ పని పూర్తి చేస్తామంటూ ట్రంప్ తాజాగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఈ క్రమంలో ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో జరిగిన ఇస్లామిక్ సహకార సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆ రెండు దేశాలు తమ పై దాడి చేసినప్పుడు సమర్థంగా పోరాడిన ఇరాన్ తన శక్తిని నిరూపించుకుందన్నారు. ఇప్పుడు మరోసారి మా పని పూర్తి చేస్తామని ఎవరైనా అనుకుంటే మరింత బలంగా కలబడతామన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ మీ అదృష్టాన్ని ఇంకోసారి పరీక్షించుకోవాలనుకుంటున్నారా? అయితే ప్రయత్నించండి. కానీ, జాగ్రత్త. మాకు కూడా



పూర్తికాని పనులు చాలా ఉన్నాయని అరాగ్చీ హెచ్చరించారు. స్వదేశంలో చట్టపరమైన పరిణామాలను తప్పించుకోవడానికి అమెరికాను మరో సైనిక ఘర్షణలోకి లాగడానికి నెతన్యాహు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆయన జైలు జీవితాన్ని తప్పించుకోవడానికి ట్రంప్‌ను వాడుకుంటున్నారన్నారు. ఈ చర్యల పర్యవసానాలను ఇజ్రాయెల్ తో పాటు, అగ్రరాజ్యం కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

ప్రస్తుత సంఘర్షణ వేళ అమెరికా దౌత్య మార్గాన్ని విడనాడి.. దురాక్రమణ, బెదిరింపులు, హత్యలు, ఆర్థిక యుద్ధం వంటి మార్గాలను ఎంచుకుందని అరాగ్చీ తీవ్రంగా ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను, అంతర్జాతీయ చట్టాలను అమెరికా బేఖాతరు చేస్తోందని మండిపడ్డారు. ఇరాన్ ఎప్పుడూ ఒత్తిడికి, బెదిరింపులకు లేదా బలవంతపు చర్యలకు తలవంచబోదని, తన సార్వభౌమ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదని స్పష్టం చేశారు. అయితే, పరస్పర గౌరవం, విశ్వసనీయమైన హామీల ఆధారంగా చర్చలు జరపడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

## యుద్ధం ఆపేందుకు సిద్ధం..
## కానీ వెనక్కి తగ్గని పుతిన్: జెలెన్స్కీ

**అమెరికా వైఖరిపై ఉక్రెయిన్ అసంతృప్తి**



రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు దౌత్య ప్రయత్నాలు చేస్తున్నామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించినా రష్యా దాడులు ఆపడం లేదని విమర్శించారు. కీవ్ ఇంధన మౌలిక సదుపాయాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు జరిగాయని ఆరోపించారు. అమెరికా ఆంక్షల సడలింపు, స్టార్‌లింక్ సేవలపై పరిమితులు, పేట్రియాట్ రక్షణ వ్యవస్థల కొరత తమ సైనిక సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, ఉక్రెయిన్‌కు నిఘా సమాచారాన్ని అందించడం ఆపలేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు.

## సింగపూర్‌ను కమ్మేసిన పొగమంచు



సింగపూర్ 14 రోజులుగా పొగమంచు సమస్యను ఎదుర్కొంటోంది. అక్టోబర్ 5 నుంచి గాలి నాణ్యత అనారోగ్యకర స్థాయిలోనే ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. కాలుష్యానికి గల కారణాలను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సింగపూర్ జాతీయ పర్యావరణ సంస్థ తెలిపింది. దీని ప్రభావం పర్యాటకం, బహిరంగ భోజనశాలలు, నిర్మాణం, విమానయానం వంటి రంగాలపై పడినట్లు తెలిపారు. పరిస్థితులు మరింత దిగజారితే ఆన్‌లైన్ బోధనను ప్రవేశపెట్టాలని సింగపూర్ విద్యా శాఖ యోచిస్తోంది. కాలానుగుణంగా మారే గాలుల వల్ల పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## కెనడా మిలటరీ బేస్‌లో అగ్ని ప్రమాదం

**- నలుగురు మృతి, 39 మందికి గాయాలు, 19 మంది పరిస్థితి విషమం**



కెనడాలోని ఒక మిలటరీ బేస్‌లో సంభవించిన అగ్ని ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. అల్బెర్టా ప్రావిన్స్‌లోని వేన్‌రైట్ సైనిక స్థావరంలో చెలరేగిన మంటల్లో నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 39 మంది గాయపడ్డారు. వారిలో 19 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. సైనిక శిక్షణ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గంటకు సుమారు 96 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. దీంతో అప్రమత్తమైన సహాయక బృందాలు.. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించాయి.

సైనిక శిక్షణలో ఉపయోగించే మందుగుండు పేలడంతోనే మంటలు చెలరేగి ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంపై కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాలను అవనతం చేయాలని ఆదేశించారు. కెనడా సైన్యం ఎదుర్కొన్న అత్యంత విషాదకర ఘటనల్లో ఇదొకటని పేర్కొన్నారు.

# పారా ఆసియా క్రీడల్లో భారత్‌కు పతకాల పంట

### నాలుగు స్వర్ణాలు, ఐదు రజతాలు, రెండు కాంస్యాలతో తొలిరోజు 11 పతకాలు




ఆసియా పారా క్రీడలు-2026లో భారత అథ్లెట్లు అదరగొడుతున్నారు. జపాన్‌లోని నగోయాలో సోమవారం జరిగిన పోటీల్లో భారత్‌కు ఏకంగా 11 పతకాలు వచ్చాయి. ఇందులో నాలుగు స్వర్ణాలు, ఐదు రజతాలు, రెండు కాంస్య పతకాలు ఉన్నాయి. షూటింగ్‌లో మోనా అగర్వాల్, లాంగ్‌జంప్‌లో నిషద్ కుమార్ పసిడి పతకాలతో మెరిశారు. దీంతో పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానానికి చేరుకుంది.

మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్1 విభాగంలో మోనా అగర్వాల్ అద్భుత ప్రదర్శన చేసింది. ఫైనల్‌లో ఒక దశలో ఆరో స్థానంలో ఉన్న ఆమె.. ఆ తర్వాత పుంజుకుని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

ఆసియా పారా క్రీడల రికార్డు స్థాయిలో 250 పాయింట్లు సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్, రెండుసార్లు పారాలింపిక్స్ పతక విజేత అవనీ లేఖరా 249.6 పాయింట్లతో రజతంతో సరిపెట్టుకుంది.

భారత స్టార్ పారా అథ్లెట్ నిషద్ కుమార్ పురుషుల లాంగ్‌జంప్ టీ47 విభాగంలో స్వర్ణం సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో ఈ విభాగంలో తొలిసారి పోటీపడుతున్నప్పటికీ ఒత్తిడికి లోనుకాకుండా 7.11 మీటర్ల దూరం దూకి అగ్రస్థానంలో నిలిచాడు.

అథ్లెటిక్స్‌లోనే సౌమ్య మహిళల 1500 మీటర్ల టీ12/టీ13 విభాగంలో 5 నిమిషాల 12.39 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని స్వర్ణం గెలుచుకుంది. ఇదే పోటీలో భారత్‌కు చెందిన రాధా వెంకటేశ్ 5:30.90 సెకన్లతో రజతం సాధించి భారత జట్టుకు డబుల్ పోడియం విజయాన్ని అందించింది.

మహిళల టీ11 విభాగంలో రావణి వలసనైనికి కాంస్యం దక్కింది. తొలుత మూడో స్థానంలో నిలిచిన రక్షిత రాజు నిబంధనల ఉల్లంఘన కారణంగా అనర్హతకు గురవడంతో రావణి పతకం సాధించింది.

పురుషుల ఎఫ్46 జావెలిన్ త్రో పోటీ పూర్తిగా భారత అథ్లెట్ల ఆధిపత్యంలో సాగింది. రింకు స్వర్ణం సాధించగా.. అజీత్ సింగ్ రజత పతకాన్ని దక్కించుకున్నాడు. చివరి ప్రయత్నంలో రింకు 65.11 మీటర్లు విసిరి అగ్రస్థానాన్ని అందుకున్నాడు. అజీత్ 65.02 మీటర్లతో రెండో స్థానంలో నిలిచాడు.

భారత పారా జూడో క్రీడాకారులు కోకిల, కపిల్ పర్మార్ పతకాలు సాధించారు. మహిళల జే2-52 కేజీల విభాగంలో కోకిల ఫైనల్లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన ఐబికే ఉలాన్‌బెక్ కైజీ చేతిలో ఓడి రజతం గెలుచుకుంది. పురుషుల జే1-70 కేజీల విభాగంలో కపిల్ పర్మార్ కాంస్య పతకాన్ని సాధించాడు. సెమీఫైనల్లో ఇండోనేషియాకు చెందిన జునేడీ చేతిలో 0-1 తేడాతో ఓడిన కపిల్.. కాంస్యం కోసం జరిగిన పోరులో అదే దేశానికి చెందిన అఫ్రోఫ్ రఫ్లీ షిద్కీపై 1-0తో విజయం సాధించాడు.

పురుషుల 100 మీటర్ల ఫ్రీస్టైల్ స్విమ్మింగ్ ఎస్13 విభాగంలో భారత స్విమ్మర్ రవి కార్తిక్ బుడిగినా రజత పతకం గెలుచుకున్నాడు. 56.68 సెకన్లలో రేసును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు.

# రంజీలో చిన్మయ్ సుతార్ సంచలనం

### *400 పరుగులతో చరిత్ర సృష్టించిన మిజోరం బ్యాటర్*




దేశవాళీ క్రికెట్‌లో మిజోరం బ్యాటర్ చిన్మయ్ సుతార్ చరిత్ర సృష్టించాడు. రంజీ ట్రోఫీలో ఒకే ఇన్నింగ్స్‌లో 400 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. నాగాలాండ్‌తో జరుగుతున్న ప్లేట్ డివిజన్ మ్యాచ్‌లో సోమవారం చిన్మయ్ ఈ ఘనత సాధించాడు. 517 బంతుల్లో అజేయంగా 400 పరుగులు చేసి మిజోరం భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తన ఇన్నింగ్స్‌లో 46 ఫోర్లు, ఏడు సిక్సర్లు బాదాడు. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నా.. చిన్మయ్ క్రీజులో పాతుకుపోయాడు. చివరకు మిజోరం జట్టు 9 వికెట్ల నష్టానికి 581 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.

ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో 400 పరుగుల మార్కును అందుకోవడం అత్యంత అరుదైన ఘనత. ఈ జాబితాలో బ్రియాన్ లారా, డాన్ బ్రాడ్‌మన్ వంటి దిగ్గజాలు ఉన్నారు. భారత దేశవాళీ క్రికెట్‌లో గతంలో మహారాష్ట్రకు చెందిన భౌసాహెబ్ నింబాల్కర్ 1948లో కాథియావార్‌పై అజేయంగా 443 పరుగులు చేశాడు. ఇప్పటివరకు రంజీ ట్రోఫీ చరిత్రలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. తాజాగా చిన్మయ్ 400 పరుగులతో ఈ జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. కాగా చిన్మయ్ తన అరంగేట్ర మ్యాచ్‌లో సెంచరీకి చేరువగా వచ్చి 99 పరుగుల వద్ద రనౌట్ అవ్వడం గమనార్హం.

**రంజీ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోర్లు**

443 - భౌసాహెబ్ నింబాల్కర్, 400 - చిన్మయ్ సుతార్, 379 - పృథ్వీ షా, 377 - సంజయ్ మంజ్రేకర్, 366 - ఎం.వి. శ్రీధర్, 366 - తన్మయ్ అగర్వాల్

**ప్రపంచ క్రికెట్‌లోనూ అరుదైన ఘనత**

ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు బ్రియాన్ లారా పేరిట ఉంది. 1994లో వార్విక్‌షైర్ ఆడుతూ తరఫున డర్హామ్‌పై అతడు అజేయంగా 501 పరుగులు చేశాడు. ఆ తర్వాత హనీఫ్ మహమ్మద్ (499), డాన్ బ్రాడ్‌మన్ (452నాటౌట్), భౌసాహెబ్ నింబాల్కర్ (443 నాటౌట్) వంటి దిగ్గజాలు ఈ జాబితాలో ఉన్నారు. తాజాగా చిన్మయ్ సుతార్ 400 పరుగులతో ఈ అరుదైన ఘనత సాధించిన ఆటగాళ్ల సరసన చేరాడు. రంజీ ట్రోఫీ చరిత్రలో పృథ్వీ షా 2023లో అస్సాంపై చేసిన 379 పరుగుల రికార్డును అధిగమించి రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేశాడు.

# బీసీసీఐ చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా

### - సెలెక్టర్‌గా రమేష్ పొవార్





భారత క్రికెట్ బోర్డు చీఫ్ సెలక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా నియమితులయ్యారు. అజిత్ అగార్కర్ స్థానంలో ఓజా బాధ్యతలు తీసుకుంటాడు. అక్టోబర్ 4న అగార్కర్ పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. పదవీకాలం పూర్తి అవ్వకముందే అజిత్ అగార్కర్ తన బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత తాత్కాలిక చీఫ్ సెలెక్టర్‌గా వ్యవహరించిన ఓజానే ఇప్పుడు పూర్తిస్థాయిలో ఆ బాధ్యతలు అందుకున్నాడు. ఐదుగురు సభ్యులతో కూడిన సెల క్షన్ కమిటీకి ప్రజ్ఞాన్ ఓజా నేతృత్వం వహించనున్నాడు. ప్రజ్ఞాన్ ఓజా సౌత్ జోన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. టీమ్ ఇండియా తరఫున 24 టెస్టులు, 18 వన్డేలు, 6 టీ20ల్లో ఆడాడు. గతేడాది సెప్టెంబర్లో సెలక్టర్‌గా నియమితులైన సంగతి తెలిసిందే.

భారత మాజీ క్రికెటర్ రమేష్ పొవార్‌కు కొత్త సెలెక్షన్ కమిటీలో సభ్యుడిగా బీసీసీఐ చోటు కల్పించింది. రమేష్ పొవార్ నియామకాన్ని క్రికెట్ అడ్వైజరీ కమిటీ (సీఏసీ) ఏకగ్రీవంగా సిఫారసు చేసినట్లు బీసీసీఐ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. దరఖాస్తులను పరిశీలించి, అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన అనంతరం పొవార్ పేరును ఖరారు చేసింది. టెస్టుల్లో ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగా సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని ప్రజ్ఞాన్ ఓజాకు సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారు. సెలెక్షన్ కమిటీలో శివసుందర్ దాస్, ఆర్పీ సింగ్, అజయ్ రాత్రాతో పాటు రమేశ్ పొవార్ సభ్యులుగా కొనసాగనున్నారు.

రమేశ్ పొవార్ భారత జట్టు తరఫున రెండు టెస్టులు, 31 వన్డేలు ఆడాడు. ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత కోచింగ్ రంగంలోనూ తనదైన ముద్ర వేశాడు. భారత మహిళల జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడంతో పాటు ముంబై, గుజరాత్ జట్లకు కోచ్‌గా పనిచేశాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ కోచ్‌గానూ సేవలందించాడు. భారత మహిళల జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్న సమయంలో ఆసియా కప్ టైటిల్‌ను గెలుచుకోవడంతో పాటు కామన్వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించడంలో జట్టు కీలక ప్రదర్శన చేసింది. ఈ అనుభవం ఇప్పుడు సెలక్షన్ కమిటీలో ఆయనకు ఉపయోగపడనుంది.

ఇదిలా ఉంటే, మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ సేవలను బీసీసీఐ ప్రత్యేకంగా గుర్తుచేసుకుంది. 2023 జులైలో అగార్కర్ ఈ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఆయన హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు, రెండు ఆసియా కప్ టైటిళ్లు సాధించింది. వరుసగా రెండు ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలను కూడా గెలుచుకుంది.

# 56 ఏళ్లు, 218 మారథాన్‌లు




మారథాన్ అంటే 42 కి. మీ. పరుగు, హాఫ్ మారథాన్ అంటే 21 కి.మీ.లు. చాలామందికి జీవితంలో ఒక్కటి పూర్తి చేయాలన్నా ఎంతో కష్టం. కానీ 56 ఏళ్లు వచ్చేసరికి ఏకంగా 218 పూర్తి చేశారు ఎన్డీఆర్ఎఫ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ మోహ్సెన్ షహీదీ. ఢిల్లీలో ఆదివారం జరిగిన వేదాంత ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో పాల్గొన్న ఆయన 21 కిలోమీటర్ల పరుగును గంటా 55 నిమిషాల 7 సెకన్లలో పూర్తి చేశారు. ఈ పరుగు పందెం జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగింది. సెప్టెంబరులో లద్దాఖ్‌లో జరిగిన 72కి.మీ.ల ఖార్దుంగ్ లా పాస్ ఛాలెంజ్ అల్ట్రా మారథాన్ లోనూ షహీదీ సత్తా చూపారు. 17,618 అడుగుల ఎత్తుకు అందరితోపాటు చేరుకున్నారు. ఢిల్లీ మారథాన్ ముగిశాక షహీదీ మీడియాతో మాట్లాడుతూ.. 1994లో సీఆర్పీఎఫ్‌లో చేరాక తన పరుగుల ప్రయాణం మొదలైందన్నారు. ఆఫ్రికా, ఐరోపా దేశాలతోపాటు పలు అంతర్జాతీయ మారథాన్లలో పాల్గొన్నట్లు వెల్లడించారు.

### న్యూజిలాండ్ బయల్దేరిన టీమిండియా



టీమిండియా బృందం సోమవారం న్యూజిలాండ్ పర్యటనకు బయల్దేరి వెళ్లింది. ఈ నేపథ్యంలో టీమిండియా క్రికెటర్లు అర్షదీప్, అభిషేక్, అక్షర్ పటేల్, నమన్ ధీర్ విమానంలో ప్రయాణిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. ఇక భువనేశ్వర్, వైభవ్ సూర్యవంశీలు ఎయిర్‌పోర్టులో తమ లగేజీతో కనిపించారు. మొదటి బృందంలో ఏడుగురు క్రికెటర్లు, హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, ఇతర సిబ్బంది న్యూజిలాండ్‌కు బయల్దేరి వెళ్లారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్ తిలక్ వర్మ తర్వాత జాయిన్ కానున్నారు.

రెండు నెలల పాటు సుదీర్ఘంగా సాగే న్యూజిలాండ్ టూర్లో టీమిండియా మొదట ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్, ఆ తర్వాత ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్, అనంతరం రెండు టెస్టులు ఆడనుంది. మొదట టీ20 సిరీస్ జరగనుండడంతో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత జట్టు ముందుగా బయల్దేరి వెళ్లింది. ఇటీవల వెస్టిండీస్‌తో ముగిసిన టీ 20 సిరీస్ ఆడిన జట్టులో ఉన్న ఆటగాళ్లే ఈ సిరీస్‌లో కూడా ఆడనున్నారు.

అక్టోబర్ 22న ఇరుజట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుండగా.. నవంబర్ 1న ఆఖరి టీ20 మ్యాచ్ ఆడనున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్‌లు జరగనున్న వేదికలు, మ్యాచ్ టైమింగ్ వివరాలను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. తొలి రెండు మ్యాచ్‌లు ఈ నెల 22, 24 తేదీల్లో క్రైస్ట్ చర్చి వేదికగా, మూడో టీ20 ఈ నెల 27న వెల్లింగ్టన్‌లో, ఆక్లాండ్ వేదికగా ఈ నెల 30న నాలుగో టీ20, హామిల్టన్ వేదికగా నవంబర్ 1న ఐదో టీ20. జరగనుంది. మ్యాచ్‌లన్నీ న్యూజిలాండ్ కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు మొదలుకానున్నాయి.

చైతన్య రథం సినిమా
మంగళవారం 20 అక్టోబర్ 2026 X

# ‘కరికాల’కు ‘స్పిరిట్’ గండం!





సందీప్ కిషన్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘కరికాల’. ఇది రెండు భాగాలుగా రాబోతోంది. ‘శంబాల’ ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కేథరిన్, గాయత్రి భరద్వాజ్, సాక్షి మడోల్కర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ అత్యంత ఘనంగా ఇటీవల మొదలైంది. ‘శంబాల’కు సంగీతం అందించిన శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకూ మ్యూజిక్ ఇస్తున్నాడు. సంగీత దర్శకుడిగా అతనికి ఇది 58వ చిత్రం. ఇక ‘కరికాల’ సినిమా గురించి దర్శకుడు యుగంధర్ ముని మాట్లాడుతూ అందమైన చందమామ కథలా ఈ చిత్రం ఉంటుందని, నాగలోకం, వానర లోకం అంటూ కొత్త ప్రపంచాన్ని ఈ సినిమా కోసం క్రియేట్ చేయబోతున్నామని తెలిపారు.

ఈ సినిమా ప్రథమ భాగం 2027 జూలై 2న విడుదల కాబోతోంది. అలానే దాని రెండో భాగాన్ని కూడా వచ్చే సంవత్సరమే దీపావళి కానుకగా అక్టోబర్ 28న విడుదల చేయనున్నారు. వాస్తవానికి ‘కరికాల’ సినిమా షూటింగ్ ప్రారంభం కాకముందే ఈ రెండు భాగాల రిలీజ్ డేట్స్‌ను మేకర్స్ లాక్ చేసి పెట్టుకున్నారు. దానికి తగ్గట్టుగా సినిమా ప్రారంభోత్సవాన్ని, షూటింగ్‌ను ప్లాన్ చేసుకున్నారు.

అయితే శుభమా అని షూటింగ్ ప్రారంభించిన రెండు మూడు రోజులకే ‘కరికాల’ ద్వితీయ భాగానికి పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ‘స్పిరిట్’ రూపంలో పెద్ద పోటీ ఎదురైంది. ‘కరికాల’ను మేకర్స్ పాన్ ఇండియా మూవీగా ప్లాన్ చేస్తున్నారు. దీని రెండో భాగం 2027 అక్టోబర్ 28న వస్తుంటే... ఆ మర్నాడే అక్టోబర్ 29న ‘స్పిరిట్’ విడుదల కాబోతున్నట్టు ఆ సినిమా నిర్మాతలు ఆదివారం ప్రకటించారు. అలా వచ్చే దీపావళికి రెండు పాన్ ఇండియా తెలుగు సినిమాలు ఒకదానితో ఒకటి పోటీ పడబోతున్నాయి. అయితే ఆ సమయానికి మరికొన్ని సినిమాలు వీటితో జత అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మొత్తం మీద ఇది ‘కరికాల’ టీమ్‌ను కాస్తంత ఇబ్బందికి గురిచేసే అంశమే అనుకోవాల్సి ఉంటుంది.



## రజనీ మ్యాజిక్ అంటేనే వేరే లెవల్..

జైలర్ 2’ సినిమాపై అభిమానులు చూపిస్తున్న ప్రేమకు, మద్దతుకు కృతజ్ఞతలు అంటూ ఆ చిత్ర దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నెల్సన్ తెరకెక్కించిన ‘జైలర్ 2’ ఈ నెల 15న విడుదలై ఘన విజయం సాధించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని సంగీత దర్శకుడు అనిరుధ్ తో కలసి హీరో రజనీకాంత్‌ను కలిసి నెల్సన్ దిలీప్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ విషయం తెలుపుతూ ఆయన చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

ఈ ట్వీట్‌లో.. థియేటర్లలో సందడి మామూలుగా లేదు. ‘తలైవర్’ మ్యాజిక్ అంటేనే వేరు. ‘జైలర్–2’ చిత్రానికి మీరు చూపిస్తున్న అద్భుతమైన ప్రేమకు, అందిస్తున్న ఆదరణకు ధన్యవాదాలు. ప్రేక్షకులు ఇలా ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటుంటే చూసే ఆ ఆనందమే వేరు. మీ అందరి ప్రేమకు, మద్దతుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు అని పేర్కొన్నారు.

మరోవైపు ‘జైలర్–2’ చిత్రం విడుదలైన నాలుగు రోజుల్లోనే రూ.400 కోట్ల పైచిలుకు వసూళ్లు సాధించినట్టు సమాచారం. సోమ, మంగళవారాలు కూడా సెలవులు కావడంతో ఈ చిత్రం వసూళ్ళు రూ.500 కోట్లను దాటవచ్చని సినీ ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అదే జరిగితే ‘జైలర్’ తొలిభాగం వసూళ్లను రెండో భాగం అధిగమించినట్టే. తెలుగులోనూ ఈ సినిమాకు జనాలు బ్రహ్మరథం పడుతున్నారు. టికెట్ ధరలు అధికంగా ఉన్నప్పటికీ, టాక్ పాజిటివ్‌గా రావడం, పండగ సీజన్ కావడంతో.. ఈ సినిమా భారీగా కలెక్షన్లను రాబడుతోంది.

## బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు షాక్

### - ఓసీఐ కార్డు రద్దుకు ఎఫ్ఆర్ఆర్ఓ చర్యలు



బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ ఖాన్‌కు ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) మరో నోటీసు జారీ చేసింది. ఆయన ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఓసీఐ) కార్డును ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని కోరింది. ఈ మేరకు 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. భారత్‌ను విడిచి వెళ్లాలంటూ గతంలో ఎఫ్ఆర్ఆర్ఓ జారీ చేసిన నోటీసును బాంబే హైకోర్టులో ఇమ్రాన్ ఖాన్ సవాలు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

భారత్‌ను విడిచి వెళ్లాలంటూ ఎఫ్ఆర్ఆర్ఓ ఇచ్చిన నోటీసును సవాలు చేస్తూ ఇమ్రాన్ ఖాన్ ఈ నెల 17న బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఎఫ్ఆర్ఆర్ఓ ఆదేశాన్ని రద్దు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 10న ముంబయిలో జరిగిన కాక్రోచ్ పార్టీ నిరసనలో ఇమ్రానాఖాన్ పాల్గొన్నారు. ఈ నిరసనలో పాల్గొన్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని, ఆ తర్వాత విడుదల చేశారు. ఈ పరిణామాల అనంతరం అక్టోబర్ 14న ఇమ్రాన్ ఖాను భారత్‌ను విడిచి వెళ్లాలని ఎఫ్ఆర్ఆర్ఓ నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 28లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఇమ్రాన్ అమెరికా పౌరుడని, ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025 నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపిస్తూ ఈ నోటీసులు ఇచ్చింది.

## రామ్ సినిమాలో విలన్‌గా రితేశ్ దేశముఖ్



రామ్ పోతినేని ప్రధాన పాత్రలో నటిస్తూ తొలిసారి మెగా ఫోన్ చేపట్టి తెరకెక్కిస్తున్న చిత్రం ‘రాపో 23’ (వర్కింగ్ టైటిల్). రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని దాదాపు రూ.100కోట్లతో దీన్ని నిర్మిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో ఒక బాలీవుడ్ హీరో కూడా భాగమయ్యారు. నటుడు రితేశ్ దేశముఖ్‌కు వెల్కమ్ చెబుతూ చిత్రబృందం వీడియో పంచుకుంది. ఇందులో రితేశ్ విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో వీర అనే పాత్రలో రామ్ స్టైలిష్‌గా కనిపించనున్నారు.

## 23 నుంచి నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో ‘గజబ్ రాత్’




బాలీవుడ్ నటుడు మనోజ్ బాజీపేయి నటించిన లేటేస్ట్ సస్పెన్స్ థ్రిల్లర్ గజబ్ రాత్. నీరజ్ పాండే, రితేశ్ షా సంయుక్త దర్శకత్వం వహించారు. ఈ సినిమా అక్టోబర్ 23న నేరుగా నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమాలో పోలీస్ అధికారిగా మనోజ్ బాజీపేయి అభిమానులను మెప్పించనున్నారు. కాగా.. మొదట ఈ సినిమాకు ఘూసఖోర్ పండత్ అనే పేరును ఖరారు చేశారు. ఆ టైటిల్‌తోనే కొన్ని ప్రచార చిత్రాలను కూడా విడుదల చేశారు. ఆ తర్వాత సినిమా పేరు, మనోజ్ పాత్ర తీవ్ర వివాదానికి దారితీసింది. మూవీ టైటిల్, స్టోరీ లైన్ తమ వర్గాన్ని కించపరిచేలా ఉందని దర్శకులపై బ్రాహ్మణసంఘం ఫిర్యాదు చేసింది. ఈ సినిమా విడుదలను నిలిపివేయాలని కోరుతూ ఆ సంఘం కోర్టును ఆశ్రయించింది. దీంతో మేకర్స్ సినిమా పేరును వెంటనే మార్చేశారు. ‘గజబ్ రాత్’ గా పేరు మార్చారు. ఈ చిత్రంలో నుష్రత్ భరుచ్చా, సాకిబ్ సలీమ్, దివ్యా దత్తా, కికు శారదా, శ్రద్ధా దాస్ కీలక పాత్రల్లో నటించారు.



## రియల్ హీరో టైగర్ ష్రాఫ్!

### - మహారాష్ట్ర డిప్యూటీ సీఎం షిండే పరామర్శ

సినిమాల్లో విలన్లను చిత్తు చేస్తూ, ఒళ్లు గగుర్పొడిచే స్టంట్స్‌తో ప్రేక్షకులను అలరించే బాలీవుడ్ యాక్షన్ స్టార్ టైగర్ ష్రాఫ్.. నిజ జీవితంలోనూ హీరో అనిపించుకున్నారు. ముంబైలోని జుహు ప్రాంతంలో టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా తమ భద్రత గురించి ఆందోళన చెందుతారు. కానీ కాల్పుల ఘటన అనంతరం గాయపడిన డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించేందుకు టైగర్ స్వయంగా చొరవ తీసుకున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లోనూ బాధితుడికి సాయం చేయాలనే పడిన తపన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనలో ఆయన కుడి చేతికి, ఛాతి భాగంలో స్వల్ప గాయాలయ్యాయి. అయితే కాల్పుల్లో తనకు గాయాలయినప్పటికీ.. అంతకు మించి ప్రమాదం లో ఉన్న తన డ్రైవర్ ను ష్రాఫ్ స్వయంగా ఆయనే డ్రైవ్ చేసుకుంటూ నానావతి ఆసుపత్రికి తీసుకెళ్లారు.

మరోవైపు, ఈ కాల్పుల ఘటనతో ముంబైలో సినీ ప్రముఖుల భద్రతపై చర్చ మళ్లీ మొదలైంది. దాడికి గల కారణాలు, ఇందులో పాల్గొన్నవారి పాత్ర, ఇతరుల ప్రమేయం వంటి అంశాలపై పోలీసుల దర్యాప్తు కీలకం కానుంది.

మరోవైపు ఇలాంటి కాల్పులను ఉపేక్షించేది లేదని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే ప్రకటించారు. ఆదివారం రాత్రి ష్రాఫ్‌ను పరామర్శించిన ఏక్ నాథ్ షిండే .. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముంబయిలో ఇలాంటి ఘటనలను జరగనీయబోమని ఆయన స్పష్టం చేశారు.

ఇక ఈ కాల్పులను ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ (ఏఐసీడబ్ల్యూఏ) ఖండించింది. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాలీవుడ్‌కు మరింత భద్రత కల్పించాలని డిమాండ్ చేసింది. ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఇలాంటి దాడులు పునరావృతమవడం భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ముంబయి నగర నడిబొడ్డున ఒక సెలబ్రిటీకే భద్రత లేనప్పుడు.. ఒక సాధారణ వ్యక్తి ఎలా సురక్షితంగా బతుకుతాడు. ముంబయి వీధులు మరోసారి రక్తంతో తడిసిపోతున్నాయి. భయం నీడలో బాలీవుడ్ పనిచేయలేదు. కాల్పులు జరిపిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఏఐసీడబ్ల్యూఏ డిమాండ్ చేసింది.